

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాష్ట్ర భవిష్యత్ కోసం. మీ పిల్లల భవిష్యత్ కోసం నేను ధర్మపోరాటం చేస్తున్నాను. మీరంతా నాతో కలసి నడవండి. నన్ను నడిపించండి. అందరూ సమిష్టిగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



గుంటూరు జిల్లా నంబూరులోని హజ్ క్యాంప్ వద్ద హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా యాత్రికులకు మిఠాయిలు, యాత్రలో ఉపయోగపడే వస్తువులతో కూడిన కిట్‌ను అందించిన టీడీపీ అధినేత.



# రాజంపేటలో దుమ్ములేపిన యువగళం



2

యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాజంపేట నియోజకవర్గంలో హోరెత్తింది. అడుగడుగునా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు యువనేత లోకేష్ కు ఎదురేగి బ్రహ్మరథం పట్టారు. 120వరోజు యువగళం పాదయాత్ర కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద నుంచి ప్రారంభమైన చలమారెడ్డిపల్లి మీదుగా టక్కోలు వద్ద రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టిడిపి ఇంచార్జ్ చెంగల రాయుడు, గంటా నరహరి, నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో యువనేతకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులతో నీరాజనాలు పడుతూ తమ గ్రామాల్లోకి ఆహ్వానించారు. పార్టీ అభిమానులు బాణాసంచా కాల్చి కేరింత కొడుతూ యువనేతకు ఘనస్వాగతం పలికారు. టక్కోలులో గ్రామస్తులు, రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. తర్వాత పెన్నా క్రాస్, మాచుపల్లి మీదుగా చింతిగారిపల్లి శివారు విడిది కేంద్రానికి చేరుకున్నారు. కడపలోని విడిది కేంద్రంలో న్యాయవాదులు, పాస్టర్లు, పులివెందుల పార్టీ కార్యకర్తలతో సమావేశమై వారి సాధక బాధలు తెలుసుకున్నారు. 120వరోజు యువనేత లోకేష్ 12.1 కి.మీ. నడక సాగించారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1528.9 కి.మీ. మేర పూర్తయింది. శుక్రవారం సిద్దవటం ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వహించే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.

2లో

# గవర్నర్‌ని కలిసిన టీడీపీ నేతలు



3

- క్షీణించిన శాంతి భద్రతలు, పౌరులపై జరుగుతున్న దాడులు, పోలీస్ వ్యవస్థ వైఫల్యంపై గవర్నర్‌కు నివేదించిన నేతలు.
- లోకేశ్‌కి ముప్పు ఉంది, పాదయాత్రకు పటిష్ట బందోబస్తు కల్పించాలి
- నాలుగేళ్ల జగన్ పాలనలో మైనార్టీలపై పెచ్చుమీరినదాడులు.
- దాడులపై చర్యలు తీసుకోవాలని గవర్నని కోరిన ప్రధాన ప్రతిపక్షనేతలు.

# రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపుతో పేదలకు నిలువనీడ లేకుండా చేస్తున్న జగన్



3

రిజి(స్ట్రేషన్, స్టాంపుల శాఖ ఆధ్వర్యంలో జగన్ రెడ్డి పన్నుల బాదుడు

| పట్టణాలు, కార్పొరేషన్ పరిధి | | |
|---|---|---|
| | గతంలో (చ.అ) | ప్రస్తుతం(చ.అ) |
| గ్రౌండ్ ఫ్లోర్ (1,2 అంతస్థులు) | రూ.1,200 | రూ.1,400 |
| నగర, పట్టణ పంచాయతీ పరిధి | | |
| గ్రౌండ్ ఫ్లోర్ (1,2 అంతస్థులు) | రూ.1,060 | రూ.1,200 |
| గ్రామీణ ప్రాంతాలు | | |
| గ్రౌండ్ ఫ్లోర్ (1,2 అంతస్థులు) | రూ.770 | రూ.850 |

**నాలుగేళ్లలో ఆరుసార్లు రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు**

రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఆధ్వర్యంలో

జగన్ పన్నుల బాదుడు

పట్టణాలు, కార్పోరేషన్ పరిధి

నగర, పట్టణ పంచాయతీ పరిధి

గ్రామీణ ప్రాంతాలు

వాణిజ్య సముదాయాలు

నగర, కార్పోరేషన్ పరిధి

నగర, పట్టణ పంచాయతీల్లో

గ్రామీణ ప్రాంతాల్లో

# గవర్నర్‌ని కలిసిన టీడీపీ నేతలు





(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని టీడీపీ నేతలు చెప్పారు. గురువారం నాడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో టీడీపీ సీనియర్ నేత, శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు, కొల్లు రవీంద్రలు గవర్నర్‌ని కలిశారు. ఈ సంధర్భంగా యువగళం పాదయాత్రను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు సృష్టిస్తున్న అడ్డంకులు, పోలీసులు వ్యవహరిస్తున్నతీరు, రాష్ట్రంలో మైనార్టీలపై జరుగుతున్న దాడులఅంశాల్ని గవర్నర్‌కు నివేదించారు. గవర్నర్‌ని కలిసిన అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలు కుంటుపడ్డాయి. ప్రజాస్వామ్యంలేదు, రాజ్యాంగమంటేలెక్కలేదు. ప్రజలకు కనీసం మాట్లాడే స్వేచ్ఛలేదు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలపై గత నాలుగేళ్లలో జరిగిన దాడులు రాష్ట్రచరిత్రలో ఎన్నడూ జరగలేదు. మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, మానభంగాలు వంటి ఘటనలు 50పైకి జరిగాయి. ఇవన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి వీటిపై కమిటీ వేసి విచారణ జరపమని కోరాం. మరో వైపు నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించిన నాటినుంచి ప్రభుత్వం అడుగడు గునా ఆటంకాలుసృష్టిస్తోంది. సభలు జరపకుండా అడ్డుకున్నారు, మైక్ లాక్కు న్నారు. పాదయాత్రకు మాపార్టీకార్యకర్తల్ని రానివ్వకుండా ఎక్కడిక్కడ వారి వాహనాలు పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల సహకారంతో వైసీపీ గూండాలు మా పార్టీ కార్యక్రమాల్లో చొర బడిదాడులు చేస్తున్నారు. ఆకతాయిలు లోకేశ్ పై కోడిగుడ్లు విసిరారు. లోకేశ్ కి ప్రాణహాని ఉందని పాదయాత్రకు పటిష్ట భద్రత కల్పించాలని డీజీపీ, గవర్నర్ కి మేం లేఖలు రాసినా స్పందన లేదు. 2016లో జరిగిన ఎన్ కౌంటర్లో 22మంది మావోయిస్టులు చనిపోయిన సందర్భంలో చంద్రబాబునాయుడు, లోకేశ్ పై దాడులు చేస్తామని నాడు మావోయిస్టులు బహిరంగంగా చెప్పారు. రాయలసీమలో కొంత మంది రౌడీలు ప్రెస్ మీట్ పెట్టి మరీ లోకేశ్‌ని అంతమొందిస్తామంటూ మాట్లాడారు. లోకేశ్‌కి ఏం జరిగినా సీఎం జగన్ రెడ్డి బాధ్యత వహించాలి. లోకేశ్ పాదయాత్రకు భద్రత పెంచి పాదయాత్ర సజావుగా జరిగేలాచూడాలని గవర్నర్‌ని కోరాం. తాము చెప్పిన అంశాలపై గవర్నర్ సానుకూలంగా స్పందించారు. వైసీపీ సైకోలు కవ్వింపుచర్యలకు పాల్పడుతుంటే, పోలీసులు చోద్యంచూస్తున్నారు. టీడీపీ కార్యక్రమాలు జరిగే చోట వైసీపీ ఫ్లెక్సీలుకట్టి సైకోలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఒక రాజకీయపార్టీ కార్యక్రమం ఉంటే అదే రోజు మరో పార్టీ ఫ్లెక్సీలు కట్టి కవ్వింపు చర్యలకు పాల్పడటం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడైనా జరిగిందా? మహానాడు జరిగిన రాజమండ్రిలో వైసీపీఫ్లెక్సీలు కట్టారు. చంద్రబాబు, లోకేశ్‌లపై అసభ్య పదజాలం వాడుతూ... యువగళంపాదయాత్రలో ఫ్లెక్సీలు కట్టి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నా పోలీసులుచోద్యం చూస్తున్నారు. వైసీపీ కార్యక్రమాలు ఉన్నచోట జగన్ చేసిన అవినీతిని వివరిస్తూ మేంకూడా ఫ్లెక్సీలు కడతాం. అప్పుడు ఈ పోలీసులు ఏం చేస్తారో చూస్తాం" అని అచ్చెన్నాయుడు తేల్చిచెప్పారు. శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్ మాట్లాడుతూ "మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి వారి జీవితాలతో చెటగాట మాడుతున్నారు. 2019 నుంచి నేటివరకు ముస్లింలపై జరిగిన దాడుల్ని గవర్నర్ కి వివరించాం. బాధితులు పోలీసు స్టేషన్ కి వెళ్తే కనీసం ఫిర్యాదులు తీసుకోవటం లేదు. 4 ఏళ్లలో మైనార్టీలపై భౌతికదాడులు, మానభంగాలు, హత్యలు, ఆస్తులవిధ్వంసం వంటి అనేక ఘటనలు జరిగాయి. నంద్యాలలో అబ్దు ల్ సలాంపై అక్రమకేసులు బనాయించి హింసించి కుటుంబం మొత్తం ఆత్మ హత్యకు పాల్పడేలాచేశారు. రాజమహేంద్రవరంలో అబ్దుల్ సత్తార్ కుటుంబం వైసీపీ దారుణానికి బలైంది. పల్నాడు జిల్లాలోని అనేక గ్రామాల్లో ముస్లిం, మైనా ర్టీలను గ్రామాలనుంచి తరిమేశారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనారిటీలపై జరిగిన దారుణాలు, దాష్టీకాలను గవర్నర్ కి విన్నవించాము. వాటిపై విచారణ జరిపి తగినచర్యలు చేపడతామని గవర్నర్ హామీ ఇచ్చారు." అని షరీఫ్ తెలిపారు.

# నాలుగేళ్లలో ఆరుసార్లు రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో మౌలిక సదుపాయాలు, వసతులు వంటి వాటిపై దృష్టి సారించకుండా రిజిస్ట్రేషన్ ఛార్జీలు, భూముల విలువలు, వివిధ పన్నుల ఛార్జీలు పెంచుకుంటూ పోతున్నారు.రిజిస్ట్రేషన్ కార్యాలయాలను పాలిచ్చే ఆవులుగా మార్చి దోచుకుంటున్నారు. గత నాలుగేళ్లలో ఛార్జీలు పెంచడంపై చూపించే శ్రద్ధలో ఒక్కశాతమైనా మౌలిక వసతులపై దృష్టి పెట్టారా?విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి కనీస సదుపాయాలు కల్పించకుండా ఛార్జీల పెంపుపైనే దృష్టి పెట్టడం దుర్మార్గం. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఉసుపు పోసుకుంటున్నారు. రాష్ట్ర రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మరోసారి రకరకాల ఫీజులు పెంచి, ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపింది. ఆస్తులు కొనుగోలు చేసే పేద, మధ్య తరగతి వారిపై పన్నులు భారీగా పెంచారు.రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఉమ్మడిగా ఉన్న నిర్మాణాల విలువల జాబితా (స్ట్రక్చరల్) నుంచి 'వాణిజ్యసముదాయాలు' పేరుతో కొత్త కేటగిరీని సృష్టించింది. గ్రామీణ, పట్టణాలనే తేడా లేకుండా పెంచిన కొత్త విలువలు 2023, జూన్ ఒకటి నుంచే అమల్లోకి వచ్చాయి. వెయ్యి చదరపు అడుగుల ప్లాట్ కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ ఛార్జీల రూపేణా గతంలో కంటే రూ.15 వేల వరకు ఎక్కువగా చెల్లించాల్సి వస్తోంది. మార్కెట్ విలువ అదనంగా రూ.2 లక్షలు (రూ.1,200 నుంచి రూ.1,400కు పెంచడం వల్ల) చేయడం వల్ల ఈ భారం పెరిగింది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటివరకు ఆరు సార్లు భారాన్ని మోపింది. 2022 ఏప్రిల్లో 11వ కొత్త జిల్లా కేంద్రాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో మార్కెట్ విలువలను జాతీయ రహదారులు, దుకాణాలు, సమీపంలో పరిశ్రమలు, ఇతర అంశాల ప్రతిపాదికగా 13% నుంచి 75% వరకుపెంచారు. 2023 ఏడాది ఏప్రిల్ నుంచి యూజర్ ఛార్జీలు పెరిగాయి. మళ్లీ 2023 జూన్ ఒకటి నుంచి ఎంపికచేసిన గ్రామాల్లో భూముల విలువలను సవరించి, పెంచారు. అయితే నిర్మాణాల (స్ట్రక్చర్) మార్కెట్ విలువలను రాష్ట్రవ్యాప్తంగా పెంచేశారు. 2022 ఏడాది కూడా జూన్ 1నే ఈ ఫీజులు పెరిగాయి. సినిమా హాళ్లు, మిల్లులు, కర్మాగారాలు, కోళ్లఫారాల భవన నిర్మాణాలపైనా భారం మోపారు. తాటాకు, కొబ్బరాకులు, రెల్లుగడ్డితో కప్పే గుడిసెల పైనా చదరపు అడుగుకు అదనంగా రూ.10 చొప్పున బాదుతున్నారు. గ్రామీణ, పట్టణాలనే తేడా లేకుండా.. అప్పటి విలువలపై సగటున 5% చొప్పున పెంచారు. ఆ ఉత్తర్వులను తాజాగా సవరిస్తూ మళ్లీ ప్రజలపై భారాన్ని మోపారు.వాణిజ్య ప్రాంతాల వారీగా కూడా ప్రత్యేక భారాన్ని మోపారు.అసంపూర్తి నిర్మాణాలకు సంబంధించి పునాది స్థాయిలో ఉంటే 25%, స్లాబ్ స్థాయిలో 65%, పూర్తయ్యే దశలో 85% చొప్పున వసూలు చేయనున్నారు.అభివృద్ధిని గాలికి వదిలేసి జగన్ రెడ్డి ప్రజలపై రిజిస్ట్రేషన్, వివిధ రకాల ఫీజులు పెంచి భారం మోపుతోంది.

| వాణిజ్య సముదాయాలు | |
|---|---|
| నగర, కార్పొరేషన్ పరిధి | |
| గ్రౌండ్ ఫ్లోర్(చ.అ) | రూ.1,700 |
| మొదటి అంతస్తుకు | రూ.1,600 |
| రెండు అంతస్థుల పైన | రూ.1,500 |
| సెల్లార్ పార్కింగ్ | రూ.1,000 |
| ఆర్సీసీ నిర్మాణాలు (10 అడుగల ఎత్తుకుపైన వాణిజ్య సముదాయాలకు) | రూ.1,500 |
| నగర, పట్టణ పంచాయతీల్లో | |
| గ్రౌండ్ ఫ్లోర్(చ.అ) | రూ.1,450 |
| మొదటి అంతస్తుకు | రూ.1,400 |
| రెండు అంతస్థుల పైన | రూ.1,300 |
| సెల్లార్ పార్కింగ్ | రూ.900 |
| ఆర్సీసీ నిర్మాణాలు (10 అడుగల ఎత్తుకుపైన వాణిజ్య సముదాయాలకు) | రూ.1,250 |
| గ్రామీణ ప్రాంతాల్లో | |
| గ్రౌండ్ ఫ్లోర్(చ.అ) | రూ.1,000 |
| మొదటి అంతస్తుకు | రూ.950 |
| రెండు అంతస్థుల పైన | రూ.900 |
| సెల్లార్ పార్కింగ్ | రూ.700 |
| ఆర్సీసీ నిర్మాణాలు (10 అడుగల ఎత్తుకుపైన వాణిజ్య సముదాయాలకు) | రూ.900 |

మన్నవ సుబ్బారావు,

చైతన్యరథం

# దేశంలోనే నెంబర్ 1 హజ్ హౌస్ విజయవాడలో నిర్మిస్తాం

**- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు -**

**నంబూరులో హజ్ యాత్రికులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ అధినేత**









రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు జిల్లాలోని నంబూరు లోని హజ్ క్యాంప్ కు వెళ్లిన చంద్రబాబు నాయుడు ముస్లిం సోదరులతో ముచ్చటించారు. వారికి మిఠాయిలు, యాత్రలో ఉపయోగపడే పలు వస్తువులతో కూడిన కిట్ ను అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రతి ముస్లిం జీవితంలో ఒక్క సారి అయినా మక్కాకు వెళ్లాలి అనుకుంటారు. పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. నాడు హైదరాబాద్ లో హజ్ హౌస నిర్మాణం చేశాం. అంతకు ముందు హజ్ యాత్రకు వెళ్లాలి అనుకునే వారు ముంబై వెళ్లాల్సి వచ్చేది. హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టిన తరువాత యాత్రికులకు సౌకర్యం లభించింది. రాష్ట్ర విభజన తరువాత విజయవాడలో 10 ఎకరాల్లో హజ్ హౌస్, ఇతర నిర్మాణాలు కట్టాలని శంకుస్థాపన చేశాం. కానీ నేడు ఆ పనులు నిలిచిపోయాయి. తెలుగు దేశం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలోనే నెంబర్ 1 గా ఉండే హజ్ హౌస్ ను విజయవాడలో నిర్మిస్తామని నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముస్లిం నేతలు వహీద్ హుస్సేన్, షబ్లీలు సమకూర్చిన యాత్రికుల కిట్ లను అందరూ స్వీకరించాలని చంద్రబాబు నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్, మాజీ ఎమ్మెల్యేలు జలీల్ ఖాన్, ధూళిపాళ్ల నరేంద్ర, అత్తర్ చాంద్ బాషా, శ్రవణ్ కుమార్, పార్టీ ముస్లిం మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, పార్టీ అధికార ప్రతినిధి రఫీ తదితర నేతలు పాల్గొన్నారు.









చైతన్యరథం

# ఒకే చోట చంద్రబాబు అభివృద్ధి-జగన్ విధ్వంసం!





యువగళం పాదయాత్రలో ప్రజలు కష్టాలు తెలుసుకుని కన్నీళ్లు తుడుస్తూ ముందుకు సాగుతోన్న టిడిపి యువనేత నారా లోకేష్.. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులు-వైసీపీ పాలనలో సాగుతున్న విధ్వంసాన్ని

**- కడప నియోజకవర్గంలో సెల్ఫీలు తీసి చూపించిన నారా లోకేష్**

సెల్ఫీలతో వివరిస్తూ ప్రజల్ని చైతన్యపరుస్తున్నారు. కడప జిల్లాలో యువగళం పాదయాత్ర గురువారం చెలమారెడ్డి పల్లి మీదుగా సాగుతుండగా అక్కడ టిడ్కో ఇళ్ల ముందు లోకేష్ సెల్ఫీ దిగారు. చంద్రబాబు పాలనలో పేదల కోసం సకల సౌకర్యాలతో నిర్మించిన టిడ్కో ఇళ్లకి రంగులేసుకున్న వైసీపీ సర్కారు తీరుని ఎండగట్టారు. చలమారెడ్డిపల్లిలోని పాలకొండని 6 కి.మీ. పొడవునా తవ్వేసి ట్రక్కు 5వేల చొప్పున అమ్ముకొని సొమ్ము చేసుకున్న వైకాపా అనకొండల గుట్టు రట్టు చేశారు. తాగునీరు, కరెంటు సహా ఎటువంటి మౌలిక సౌకర్యాలు లేని కొండపై పేదలకు సెంటుపట్టాలిచ్చి డబుల్ దోపిడీకి పాల్పడిన వైకాపా విధ్వంసాన్ని ప్రజల ముందుంచారు.

**పాలకొండను మింగేసిన వైసిపి అనకొండలు!**

వైసిపి అక్రమార్కులు కంటపడితే చాలు కొండలు, గుట్టలు మాయమై పోతున్నాయి. ఇది కడపశివారు చలమారెడ్డిపల్లిలోని పాలకొండ. వైసిపినేతలు ఈ కొండను దాదాపు 6 కి.మీ. పొడవునా తవ్వేసి ట్రక్కు 5వేల చొప్పున అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. తాగునీరు, కరెంటు సహా ఎటువంటి మౌలిక సౌకర్యాలు లేని ఇదే ప్రాంతంలో పేదలకు సెంటుపట్టాలిచ్చి డబుల్ దోపిడీకి పాల్పడ్డారు. జలగన్న పాలనలో వైసిపి అనకొండల అడ్డగోలు దోపిడీకి ఇది జస్ట్ శాంపుల్ మాత్రమేనని లోకేష్ వ్యాఖ్యానించారు.

**ఇవి చంద్రన్న నిర్మించిన టిడ్కో ఇళ్లు...**

**పేటిఎం కుక్కల్లారా...స్టిక్కర్లు, కాపీ బతుకెవరిది?!**

చంద్రన్న చల్లని పాలనకు ఆనవాళ్లు కడప శివారు చలమారెడ్డిపల్లిలో నిర్మించిన ఈ టిడ్కోగృహాలు. కడపనగరంలోని పేదల కోసం గత టిడిపి ప్రభుత్వం 1440 టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టింది. టిడ్కోగృహాల సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పేదలకు అందించడం చేతగాని జగన్ ప్రభుత్వం సిగ్గూ,లజ్జా లేకుండా రంగులు, స్టిక్కర్లు మాత్రం వేసుకుంటోంది. ఈ ఇళ్లు చూశాకైనా ఎవరిది స్టిక్కర్ల బతుకో, ఎవరిది ఎవరు కాపీ కొడుతున్నారో సోషల్ మీడియాలో చెలరేగిపోయే పేటిఎం కుక్కలకు అర్థమవుతుందా అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

# యువనేతను కలిసిన టక్కోలు రైతులు





రాజంపేట నియోజకవర్గం టక్కోలు, కడపాయపల్లి, లింగపల్లి రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు.మా గ్రామాలు తరచూ పెన్నానది ముంపుకు గురవుతున్నాయి. 1986లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాతి రక్షణగోడ నిర్మించారు. కాలక్రమంలో వరద తీవ్రతకు ఈ గోడ దెబ్బతిని కొట్టుకుపోయింది.ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకోలేదు. మా గ్రామాల పరిధిలో వేల ఎకరాల భూములు వరదల సమయంలో మునుగుతున్నాయి.1998లో మా గ్రామాలు వారం రోజులు జల దిగ్బంధంలో ఉన్నాయి.మనుషులు, పశువులు, పంటలు కొట్టుకుపోయి తీవ్ర నష్టం సంభవించింది.మీరు అధికారంలోకి వచ్చాక పెన్నానదికి రక్షణ గోడ నిర్మించాలని కోరుతున్నాం.

నారా లోకేష్ స్పందిస్తూ...

ముఖ్యమంత్రి జగన్‌కు దోచుకోవడం, దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంపై లేదు.జగన్మోహన్ ధనదాహం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. అధికారంలోకి వచ్చాక కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టకపోగా, గత ప్రాజెక్టులకు మరమ్మతులు చేయలేని దిక్కుమాలిన ప్రభుత్వం రాజ్యమేలుతోంది.టిడిపి అధికారంలోకి వచ్చాక పెన్నానదికి రక్షణ గోడ నిర్మించి, ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

చైతన్యరథం

# జగన్ పాలనలో న్యాయవాదులూ బాధితులే!

## అధికారంలోకి వచ్చాక న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం















**కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తాం**

**న్యాయవాదులకు హెల్త్ కార్డులు, ఇళ్లస్థలాలు ఇస్తాం**

**ముఖాముఖి సమావేశంలోయువనేత నారా లోకేష్**

కడప: జగన్ ఒక ఉగ్రవాది. అన్ని వ్యవస్థల్ని నాశనం చేసాడు. ప్రజా వేదిక కూల్చి పరిపాలన ప్రారంభించాడు... జగన్ పాలనలో న్యాయవాదులు కూడా బాధితులేనని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద న్యాయవాదులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... జగన్ న్యాయవాదులపై దాడులు చేయించాడు. న్యాయవాదులకు అనేక హామీలు ఇచ్చిన జగన్ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం.రాజకీయ లబ్ది కోసమే జగన్ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాడు. మూడు రాజధానుల పేరుతో మోసం చేయడం తప్ప ఒక్క ఇటుక పెట్టలేదు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం.నేషనల్ లా కాలేజ్ కర్నూలులో ఏర్పాటు చెయ్యాలి అని టిడిపి అనుకుంటే దానిని జగన్ వేరే ప్రాంతానికి తరలించాడు.

**కోర్టుల్లో దుర్భర పరిస్థితులు**

కోర్టుల్లో ఎంత దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయో నేను విశాఖలో స్వయంగా చూసాను. కనీసం కూర్చోడానికి కుర్చీలు, బాత్ రూంలు కూడా లేవు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ శాఖ కు అధిక నిధులు కేటాయించి నూతన భవనాలు, మౌలిక వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. మొదటి మూడు ఏళ్ల లోనే కొత్త భవనాలు ఏర్పాటు చేస్తాం.సరైన మౌలిక వసతులు, సదుపాయాలు లేకపోవడంతో కేసులు కూడా ఆలస్యం అవుతున్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిస్థితులు మెరుగుపరుస్తాం.న్యాయవాదులు చనిపోతే వారి కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సాయం అందిస్తాం.టిడిపి అధికారంలోకి వచ్చిన హెల్త్ కార్డులు అందిస్తాం.నాణ్యమైన ఇళ్లు కట్టించి న్యాయవాదులకు ఇస్తాం.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులపైప్రొఫెషనల్ ట్యాక్స్ భారం పడకుండా చేస్తాం.టిడిపి లీగల్ సెల్ ని బలోపేతం చేస్తున్నాం. ఇప్పుడు కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు ఇస్తాం.నామినేటెడ్ పదవులు కూడా న్యాయవాదులకి ఇస్తాం. చట్టాన్ని అతిక్రమించి న్యాయవాదుల పై కేసులు పెట్టిన అధికారుల పై జ్యుడిషియల్ ఎంక్వైరీ వేసి చర్యలు తీసుకుంటాం.

**లోకేష్ ఎదుట న్యాయవాదుల సమస్యలు**

న్యాయవాదలతో నిర్వహించిన సమావేశంలో పలువురు లాయర్లు తమ సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. జగన్ పాలనలో న్యాయవాదులపై అక్రమ కేసులు, దాడులు చేస్తున్నారు. మాకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలి. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేదు. హెల్త్ కార్డులు ఇవ్వాలి. న్యాయవాదులు చనిపోతే ఇతర రాష్ట్రాల్లో 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఏపిలో మాత్రం 4 లక్షలు ఆర్థిక సాయం అందుతుంది. హౌస్ సైట్స్ ఇవ్వాలి. సరైన కోర్టు భవనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. కనీసం కారు పార్క్ చేసుకునే అవకాశం కూడా కోర్టు వద్ద సదుపాయం లేదు. హైకోర్టు ను కర్నూలు కి తరలిస్తామని చెప్పి జగన్ ప్రభుత్వం మోసం చేసింది. మీరు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే హైకోర్టు బెంచ్ త్వరగా ఏర్పాటు చెయ్యాలి. కడప లో స్పెషల్ కోర్టులు రాలేదు. ఎసిబి, లోకాయుక్త లాంటి అన్ని స్పెషల్ కోర్టులు ఇతర జిల్లాల్లో ఉన్నాయి. మాకు స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయాలి. జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక సాయం అందించింది మొదట టిడిపి నే. కానీ ఇప్పుడు అర్హులకు జగన్ ప్రభుత్వం ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులు అందరికి సాయం అందించాలి. ప్రొఫెషనల్ ట్యాక్స్ నుండి మమ్మలని మినహాయించాలి. సిద్ధవటం కోర్టు భవనం నిర్మాణం పెండింగ్ లో ఉంది. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చెయ్యాలి. జగన్ ప్రభుత్వం లో న్యాయవాదులకు ఎటువంటి సంక్షేమం అందడం లేదు. లైబ్రరీ, పుస్తకాలు లేక ఇబ్బంది పడుతున్నాం. లాయర్ల పైనే పోలీసులు అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. న్యాయవాదులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు.

# చర్చిల్లో విభేదాలు సృష్టిస్తున్న జగన్!





కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల్లో చిచ్చు

అధికారంలోకి వచ్చాక చర్చిల నిర్మాణానికి సహకరిస్తాం

పెళ్లిళ్లు చేసే పాస్టర్లకు పర్మినెంట్ లైసెన్సులు ఇస్తాం

ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్

కడప: జగన్ కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు, జగన్ పాలనలో పాస్టర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాస్టర్ల కి కనీస గౌరవం లేదు, పాస్టర్ల మీద దాడులు జరుగుతున్నాయి... చర్చిల్లో విబేధాలు సృష్టిస్తున్నారని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద చర్చి పాస్టర్లతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ... క్రిస్టియన్ల సమస్యలు పరిష్కారం కోసమే టిడిపి క్రిస్టియన్ సెల్ ని బలోపేతం చేస్తున్నాం.టిడిపి హయాంలో ఏ మతం పైనా దాడులు జరగలేదు. గుడిపై దాడి జరిగినప్పుడు చంద్రబాబు గారు వెళితే కొంత మంది విమర్శించారు. ఏ మతం మీద దాడి జరిగినా మొదట స్పందించేది చంద్రబాబు గారు. హైదరాబాద్ లో మత ఘర్షణలు జరిగినప్పుడు వాటిని కంట్రోల్ చేసింది చంద్రబాబు గారు. క్రైస్తవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.టిడిపి హయాంలో కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు కి సహాయం చేసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు కి సాయం చేస్తాం.చర్చిల నిర్మాణానికి సహాయం చేస్తాం. మౌలిక వసతులతో కూడిన ప్రత్యేక స్మశానాలు ఏర్పాటు చేస్తాం.

జరుసలేం యాత్రకు సబ్సిడీ పెంచుతాం

టిడిపి అధికారంలోకి వచ్చాక జరుసలేం యాత్ర కు సబ్సిడీ పెంచుతాం.హెల్త్ కార్డులు, చనిపోతే 10 లక్షల ఆర్థిక సాయం కుటుంబానికి అందిస్తాం. ఇండిపెండెంట్ చర్చి పాస్టర్ల కుగౌరవ వేతనం పక్కాగా అందిస్తాం.మంగళగిరి లో క్రిస్మస్ అప్పుడు పాస్టర్ల కు గౌరవంగా బట్టలు పెడుతున్నా, పాస్టర్లు పెళ్లిళ్లు చేసే విధంగా పర్మినెంట్ లైసెన్స్ ఇస్తాం. జగన్ తెచ్చిన మూడేళ్ల నిబంధన ఎత్తేస్తాం.బైబిల్ కాలేజ్ ఏర్పాటుకి సహకరిస్తాం. పాస్టర్ల కు గుర్తింపు కార్డులు అందజేస్తాం.క్రిస్మస్ ఘనంగా జరిపేందుకు సహకరిస్తాం.ఏ మతాన్ని మేము చిన్న చూపు చూడం. జగన్ సృష్టించే అపోహలు నమ్మొద్దు.దళిత క్రైస్తవులకు లబ్ధి చేకూరేలా టిడిపి గతంలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నాం.

ముఖాముఖి సమావేశంలో

పాస్టర్ల ఆవేదన





ముఖాముఖి సమావేశంలో పాస్టర్లు మాట్లాడుతూ... జగన్ పాస్టర్ల విషయంలో మాట తప్పి మడమ తిప్పాడు. జగన్ పాలనలో పాస్టర్ల కు కనీస గౌరవం దక్కడం లేదు. పాస్టర్ల కు గౌరవ వేతనం ఇస్తామని మోసం చేశారు. కనీసం 10 శాతం మందికి కూడా కూడా ఇవ్వడం లేదు. ఇప్పుడు అదీ లేదు. లక్షకు పైగా ఇండిపెండెంట్ పాస్టర్లు ఉన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందడం లేదు. మమ్మల్ని రాజకీయంగా వాడుకొని జగన్ మోసం చేశారు. 10 వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తే తప్ప బ్రతకలేని పరిస్థితి. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేయాలి. ఇళ్లు నిర్మించి పాస్టర్ల కాలనీలు ఏర్పాటు చేయాలి. చర్చిల నిర్మాణం కోసం 5 సెంట్ల భూమి కేటాయించాలి. చర్చిల అభివృద్ధి కి జగన్ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదు. పాస్టర్ల ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. క్రిస్టియన్లు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. పర్మినెంట్ మ్యారేజ్ లైసెన్స్ జగన్ ప్రభుత్వం రద్దు చేసి ఇప్పుడు కేవలం మూడేళ్లకు రెన్యువల్ చేసుకోవాలి అని నిబంధన పెట్టింది. ప్రత్యేక స్మశానాలు లేక ఇబ్బంది పడుతున్నాం. హెల్త్ ఇన్స్యూరెన్స్ లేక ఇబ్బంది పడుతున్నాం. చనిపోతే ప్రభుత్వం నుండి కుటుంబానికి ఎటువంటి సాయం అందడం లేదు. క్రిస్టియన్, మైనార్టీ బోర్డు ద్వారా మాకు ఎటువంటి న్యాయం జరగడం లేదు. దీనిని విడదీసి పెడితే మాకు న్యాయం జరుగుతుంది. చర్చిల నిర్మాణం కోసం 7 వేల ధరఖాస్తులు వస్తే జగన్ ప్రభుత్వం ఈ రోజు వరకూ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా లక్ష రూపాయిలు వరకూ బ్యాంకు రుణాలు అందేలా చూడాలి. జెరూసలేం యాత్ర కు ఆర్థిక సాయం అందించాలి. గత ప్రభుత్వం ఇచ్చిన క్రిస్మస్ కానుక కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. పాస్టర్ల కు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. మేము ఏ పార్టీకి చెందిన వాళ్లం కాదు. మేము న్యాయం వైపు నిలబడతాం. వైసిపి నాయకుల పిచ్చి పరాకాష్ట కు చేరింది కడప జిల్లా లో ఒక చర్చి పై వైసిపి జెండా ఎగరేసిన ఘటన చోటు చేసుకుంది. క్రిస్మస్ కార్యక్రమానికి జగన్ ప్రభుత్వం ఎటువంటి సాయం ఇవ్వడం లేదు.

# లోకేష్‌ను కలిసిన సిద్ధవటం మండల ప్రజలు







రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండల ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు1986 జూలై 6న సిద్ధవటం మండలం మాచుపల్లి-ఖాదర్ బంగ్లా మధ్య పెన్నా నదిపై వారధి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.36 పిల్లర్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టగా, తర్వాత పనులు ముందుకు సాగలేదు. పెన్నానది ప్రవాహానికిపిల్లర్లు కొట్టుకు పోయాయి. అధికారులు, పాలకులకు ఎన్నిసార్లు చెప్పినా దీని గురించి పట్టించుకోవడం లేదు.ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే దాదాపు మండలంలోని 10గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది.12 నుండి 32కిలోమీటర్లు చుట్టూ తిరిగొచ్చే సమస్య తప్పుతుంది.మీరు అధికారంలోకి వచ్చాక ఈ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

**నారా లోకేష్ స్పందిస్తూ :** సొంత జిల్లాలో ప్రజల కోసం ఒక్క బ్రిడ్జి నిర్మించలేని అసమర్థుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.ఎన్నికల సమయంలో రాయలసీమ బిడ్డనని చెప్పుకొని ఓట్లు దండుకోవడంపై ఉన్న శ్రద్ధ..జిల్లాప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై లేదు.టిడిపి అధికారంలోకి వచ్చాక సిద్ధవటం మండల ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మాచుపల్లి-ఖాదర్ బంగ్లా నడుమ బ్రిడ్జి నిర్మించి ఈ ప్రాంత ప్రజల కష్టాలు తీరుస్తాం.కడపజిల్లాలో దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీని గెలిపించండి.

చైతన్యరథం

# ప్రజలను భయపెట్టి ప్రభుత్వం పాలన సాగిస్తోంది



-- కొల్లు రవీంద్ర --

మదిలీవట్నంలో గత రెండు రోజులుగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొల్లు రవీంద్ర నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అర్సేపల్లి గ్రామపంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలను భయపెట్టి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆరోపించారు. గ్రామాల్లో కనీసం చిన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది లేదు. రహదారులు అధ్వాన్నంగా నడచలేని పరిస్థితుల్లో ఉన్నాయి. తాగడానికి మంచినీరు లేవు. మౌలిక సదుపాయాలు గురించి పట్టించుకునే నాధుడే లేడు. ప్రజలు దీని గురించి ప్రశ్నిస్తే వారిని వాలంటీర్ల ద్వారానో. సచివాలయాల ద్వారాను భయపెట్టి మీ పెన్షన్ తీసేస్తాం మీ సంక్షేమ పథకాలు రద్దు చేస్తాం అని భయపెట్టి వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. అంటే ప్రశ్నిస్తే వారిని వేధిస్తుందా ఈ ప్రభుత్వం? ప్రశ్నించే హక్కు ప్రజలకు లేదా? ఈ ప్రభుత్వంలో ప్రశ్నించడం నేరమా? కనీస సదుపాయాలు కూడా ఏర్పరచలేని ఈ ప్రభుత్వం పాలన ఇంకెన్నాళ్లు . ప్రజాగ్రహంతో వారిని గద్దె దించే రోజు అతి త్వరలోనే ఉంది. గ్రామాల్లో పాలకులు ఒక రోజు పర్యటించి ప్రజల కష్టాలను తెలుసుకుంటే వారు ఏ పరిస్థితుల్లో జీవిస్తున్నారు అర్థమవుతుంది. కేవలం బటన్ నొక్కడం బ్యాంకులో డబ్బులు వేస్తున్నామని పత్రికలకు ప్రకటనలు ఇచ్చుకుంటే సరిపోతుందా. అరిసే పల్లి గ్రామంలో గత తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ నాలుగు సంవత్సరాలలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు. గత ప్రభుత్వంలో చేపట్టిన మంచినీటి ట్యాంకుల వల్ల ఇప్పటికీ వాళ్లకు మంచినీటి తాగే పరిస్థితి ఏర్పడ్డాయి. గతంలో వేసిన రోడ్లు తప్ప ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక గుంతను పూడ్చింది లేదు. ఏ గడపకి వెళ్లిన ఏ పేదవాడిని కదిలించిన కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇదే నా ఈ ప్రభుత్వం సాధించిన సంక్షేమ అభివృద్ధి అని కొలురవీంద్ర సూటిగా ప్రశ్నించారు. త్వరలోనే ఈ ప్రభుత్వాన్ని సాగనంపి. ప్రజల ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలు ఏ కరువు పెట్టిన సమస్యలను ప్రథమ ప్రాధాన్యతలో వారికి పూర్తి చేసి పెడతామని కొల్లు రవీంద్ర ప్రజలకు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికి వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సాగిన ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ. మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్. మరకాని పరబ్రహ్మం. ఇంచార్జ్ లంకె శేషగిరి. సీనియర్ నాయకులు గుండు పాలెం బసయ్యా. మదిరెడ్డీ శ్రీను. గ్రామ పార్టీ నాయకులు ఉల్లి బసయ్య. కొండేటి శివ. రాష్ట్ర పెరిక సాధికార సభ్యులు రామదేని వేణు. చండీగ పాండురంగారావు. చండీగ ఉపేంద్ర మణీంద్ర. మోకా కృష్ణ. నాంచారయ్య మరియు పార్టీ నాయకులు కొక్కిలిగడ్డ నాగ రమేష్ . రాష్ట్ర రజక సాధికార సభ్యులు ఊకంటి రాంబాబు. కట్టా అంజిబాబు. గోకుల్ శివ. పడమట నాగరాజు. మరకానివాసు. రాజులపాటి నాగబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా

### మేనిఫేస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపు




ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా టీడీపీ రూపొందించిన మేనిఫేస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నందం అబద్దయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు టీడీపీ మేనిఫేస్టోపై చర్చించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫేస్టోపై విస్తృత చర్చ జరుగుతుందన్నారు. ఎన్నికల వరకు నాయకులు, కార్యకర్తలంతా ప్రజల్లోనే ఉండాలన్నారు. తొలివిడత మేనిఫేస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు. వ్యవస్థలకూ నష్టం కలిగిందన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం 25 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయినట్లు చెప్పారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ. ఉపాధి అవకాశాలు లేవన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రైతు సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి రూ. 15 వేల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తామని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు రూ. 1500 చొప్పున వారి ఖాతాల్లో వేస్తామన్నారు. సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిల ద్వారా సురక్షిత నీరు అందజేస్తామన్నారు. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 20 వేల రూపాయలు ఖాతాల్లో వేస్తారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు రూ. 3 వేల నిరుద్యోగభృతి ఇస్తామన్నారు. బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో పోతినేని శ్రీనివాసరావు. దామర్ల రాజు. పార్థసారథి, వల్లభనేని వెంకట్రావు. కేశంనేని శ్రీఅనిత మరి కొంతమంది నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరులో "భవిష్యత్తుకి గ్యారంటీ"




గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహానాడు వేదికగా తెలుగదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో "భవిష్యత్తుకి గ్యారంటీ" కార్యక్రమం, నగరంలో వెలుగు చూస్తున్న దొంగ ఓట్లు గురించి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని). పరిశీలకులు సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ మహిళ. రైతు. యువత. వెనుకబడిన తరగతుల సాధికారత బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన తొలి ఏజెండా భవిష్యత్తుకు గ్యారెంటీ అని. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా ఆర్థికంగా పేదలను సంపన్నులను చేసేలా అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ ఆచార్ణాత్మకమైన పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రకటించిందని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజలు మోసపోయిన తీరును గమనించిన తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రభావంతమైన, ఆచరణాత్మకమైన పథకాలను ప్రకటించటం జరిగింది అన్నారు. వీటిపై ప్రజలకు అవగహన కల్పించి. ఈ పథకాలు వలన వారికి కలిగే మేలును వివరించి వారిని చైతన్య పరచాలని సూచించారు. అలానే గుంటూరు నగరంలో గంపగుత్తుగా వెలుగుచూస్తున్న దొంగ ఓట్లను వెలిగితీయటానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ. ఓటర్ లిస్టుని క్షున్నంగా పరిశీలించి. ఓటర్ వెరిఫికేషన్ చేపట్టాలని రాబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని జగన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని. ఓట్లు వెరిఫికేషన్ అనేది చాలా ముఖ్యమైన అంశమని. కాబట్టి దీనిపై సీరియస్ గా పని చేయాలనీ అన్నారు. కనకాచారి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరకి వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పని చేసి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వటానికి కృషి చేయాలని. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్క పౌరుడికి న్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో మానుకొండ శివప్రసాద్. సుఖవాసి శ్రీనివాసరావు. కనపర్తి శ్రీనివాసరావు. ముత్తినేని రాజేష్. ఈరంటి వరప్రసాద్. కొమ్మినేని కోటేశ్వరావు. వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్. మానం పద్మశ్రీ కసుకుర్తి హనుమంతరావు. దాసరి జ్యోతి. అబ్దుల్ రహీం. అడక శ్రీనివాసరావు. మానం శ్రీను. పాకలపాటి శ్రీకాంత్. కన్నసాని బాజీ. రామరాజు. తన్నీరు కృష్ణ. ముస్తాన్ వలి. తెల్లగోర్ల అప్పారావు. గాలం వెంకటేశ్వర్లు. సుభాని. కూరంగి శ్రీను. దాసరి రమణ. పోపూరి సరేంద్ర. అస్మా. గుడపాటి రమేష్. సింగంశెట్టి వీరయ్య. తెలగతోటి సుధీర్. మర్రిపాటి శ్రీను తదితర ముఖ్య నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# 'మేనిఫెస్టో' ట్రైలర్ మాత్రమే

## గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్




గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన తాడికొండ నియోజకవర్గ భవిష్యత్తుకు గ్యారంటీ చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని. మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన మేనిఫెస్టో సభూతో నా భవిష్యత్ అని స్పష్టం చేసారు. అసలు దేశంలో సంక్షేమం అనేది మొదలు పెట్టిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం 18 ఏళ్ళ నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కోసం ఇంటిలో ఎంతమంది పిల్లలు వున్నా ప్రతి ఒక్కరికి తల్లికి వందనము పథకం ద్వారా 15 వేలు చొప్పున పేరున ప్రోత్సాహం, దీపం పథకం ద్వారా ఉచితంగా ప్రతి మహిళకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, బీసీలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని బిసిలకు న్యాయం చేయడమే లక్ష్యంగా.. బిసిలంతా ఎంతో కాలం నుండి కోరుకుంటున్న రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని ప్రకటించి బీసీలపై ఉన్న చిత్తశుద్ధి, బీసీలపై ఉన్న ప్రేమ చాటుకున్నారు. మన రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు 3 వేల నిరుద్యోగ భృతి. అన్నదాతకు ఆర్థికంగా చేయూతనందించడానికి అన్నదాత పథకం పేరుతో ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు ఆర్థిక సహాయం. ఇంటింటికి మంచినీటి కొళాయి లక్ష్యంగా మంచినీటి పథకం. పేదవారిని ధనవంతులుగా చేసే ఏకైక లక్ష్యంతో నిరుద్యోగ యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యతను అందించి, ఆర్థిక తోడ్పాటు కల్పించి వారిని వ్యాపారస్థులుగా తీర్చి దిద్ది ధనవంతులుగా చేయటమే పూర్ టూ రిచ్ కార్యక్రమం. ఇది ట్రైలర్ మాత్రమే. వచ్చే విజయదశమి నాటికి పూర్తి స్థాయిలో భవిష్యత్ ప్రణాళిక విడుదల చేయనున్నారు. ఎవరు ఏ కార్యక్రమాన్ని పెట్టినా అవన్నీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను కాపీ కొట్టినవే తప్ప వేరే కాదని తెలిపారు. జగన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలన్నీ డొల్లతనం, మోసపూరితమే. అందరికి సంక్షేమ పథకాలు ఇస్తున్నామని పైకి గొప్పలు చెప్పుకుంటూ, నిబంధనల పేరుతో అర్హులకు పథకాలు దూరం చేసారు. వైసీపీ ప్రభుత్వం గంజాయి ప్రభుత్వం. ఈ ప్రభుత్వంలో ఏది లేకపోయినా ఒక్క గంజాయి మాత్రం ఎక్కడ చూసినా దొరుకుతుంది. ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపాలంటే ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసి చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి కరపత్రం రూపంలో ఇంటింటికి చేర్చి, పథకాల గురించి ప్రజలకు చెప్పి ఈ మోసపూరిత ప్రభత్వాన్ని సాగనంపే భాద్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, ఇత్తడి రత్న కుమారి, గుంటువల్లి మధుసూధనరావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, నార్నె శ్రీనివాసరావు, ధనేకుల వెంకట సుబ్బారావు, మండవ నరసింహారావు, మల్లిపెద్ది రమేష్, పుట్టి రామచందరరావు, బెల్లంకొండ నరసింహారావు, షేక్ అబ్దుల్ గని, షేక్ జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## యువగళానికి బ్రహ్మరథం పట్టిన సీమ ప్రజలు

### లోకేష్ పాదయాత్రతో అధికార పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి - మిషన్ రాయలసీమ పేరుతో అభివృద్ధి ప్రణాళిక విడుదల చేయడం అభినందనీయం

- మన్నవ మోహనకృష్ణ -



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాయలసీమ ప్రజలు బ్రహ్మరథం పట్టారని. గత 120 రోజులుగా 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1516 కి.మీలకు పైగా చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుండటం హర్షించదగ్గ విషయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. మొక్కవోని దీక్షతో చేపట్టిన పాదయాత్ర వడివడిగా లక్ష్యంగా దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు. యువగళం పాదయాత్ర 1500 కి.మీలు పూర్తి చేసుకోవడాన్ని పురస్కరించు కుని లోకేష్‌కు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు మన్నవ మోహనకృష్ణ. పాదయాత్రలో నారా లోకేష్.. వైసీపీ ప్రభుత్వ అక్రమాలను బయట పెడుతుండడంతో జగన్‌తో పాటు అధికార పార్టీ ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రజాసేవ పేరుతో జనం సొమ్మును లూటీ చేస్తున్న నేతల బండారాన్ని లోకేష్ బట్టబయలు చేస్తున్నారు. అంతేకాదు తాము అధికారంలోకి వచ్చాక తప్పు చేసి వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు సాగే పాదయాత్రలో... వైసీపీ నేతల అరాచకాలను ఎండగడుతూ ప్రజలకు భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వం ఎన్ని అంక్షలు పెట్టినా వాటిని లెక్కచేయక, కవ్వింపు చర్యలకు దీటుగా బదులిస్తూ ముందుకు సాగుతున్నారు. సీమ ప్రాంతంలో దాదాపు 120 రోజులు పైబడీ చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో సీమ ప్రజల పడుతున్న కష్టాలు చూసిన లోకేష్... అధికారంలోకి వచ్చాక మిషన్ రాయలసీమ ద్వారా ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి బాట పట్టిస్తానని హామీ ఇవ్వడం ప్రసంశనీయమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక మిషన్ రాయలసీమ పేరుతో రాబోయే అయిదేళ్లలో ఏంచేస్తామనే విషయమై లోకేష విస్పష్టమైన విధానాన్ని ప్రకటించారని. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు, వాటర్ గ్రిడ్ ద్వారా 24/7 ఇంటింటికీ సురక్షితమైన మంచినీరు, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన. రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు. శ్రీశైలం కేంద్రంగా రాయలసీమను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం. లాంటి కార్యక్రమాలతో సీమ ప్రాంత భవిష్యత్తే మారిపోతుందన్నారు. నాడు-నేడు ఎప్పుడూ సీమకు అండగా ఉంది టీడీపీనే. తెలుగు గంగ నుండి హంద్రీనీవా వరకు సీమలో నీటి ప్రాజెక్టులు చేపట్టింది టీడీపీనేనని మోహనకృష్ణ పేర్కొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## టిడిపి మినీ మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్లిన వెనిగండ్ల రాము







నందివాడ మండలం జనార్ధనపురంలో టిడిపి శ్రేణులతో కలిసి పర్యటించిన గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు, వెనిగండ్ల రాము భవిష్యత్తు గ్యారెంటీపై ఇంటింటికి వెళ్లి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో యువతకు జాబ్ రావాలంటే మళ్ళీ బాబు రావాలి, వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో ఉద్యోగాలు లేవని. భావితరాల భవిష్యత్తు కోసమే చంద్రబాబు పోరాటమని, పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా చంద్రబాబు ప్రణాళికలు, పేదల పక్షాన నిలిచేలా కార్యక్రమాలను చేపడతామన్నారు.

# సీమకి మహెూదయం!

రాయలసీమ సర్వతో ముఖాభివృద్ధి అనే ఆ ప్రాంత వాసుల చిరకాల స్వప్నాన్ని సాకారం చెయ్యాలని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారు.ఇచట అంగళ్ల లో రతనాలు అమ్మినారటఅని చెప్పుకొన్న ఘనమైన చరిత్రని వర్తమానంలో నిజం చెయ్యడానికి సంకల్పించారాయన. మిషన్ ద్వారా రాయలసీమలో అద్భుతాలను సృష్టించాలని లోకేష్ ఆలోచన. వ్యవసాయాభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మిషన్ రాయలసీమ అభివృద్ధి ప్రణాళిక ప్రకటించారు నారా లోకేష్. ఇది రేపటి వెలుగులకీ ప్రస్తానం. రాయలసీమలో 119 రోజులుగా 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,516 కి.మీ. పాదయాత్ర చేస్తూ ప్రజల కష్టాలను, కడగండ్లను, కన్నీళ్లను స్వయంగా చూశాను. రాయలసీమ ప్రజల కష్టాలు తీర్చి,కన్నీరు తుడిచేందుకు నేను రాయలసీమ మిషన్ ప్రకటిస్తున్నాను. అధికారంలోకి వచ్చాక మిషన్ ద్వారా రాయలసీమ రూపురేఖలే మార్చేస్తాము అంటున్నారు లోకేష్. సీమలో అపారమైన వనరులు ఉన్నాయని, పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకొచ్చి స్థానికంగా వున్న యువతకే ఉపాధి కల్పిస్తా మని .రాయలసీమ అంటే సెల్‌ఫోన్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, కార్ల తయారీతో పాటు ప్రపంచ దేశాలకే ఫ్రూట్స్ ఎగుమతి చేసే పర్యాటక కేంద్రంగా మారుస్తామని, ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాము అన్నారు. అధికారం ఇస్తే సీమ పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం. ప్రతి ఇంటికీ వాటర్ గ్రిడ్ ద్వారా 24గంటలు సాగునీరు అందిస్తాం. శ్రీశైలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం అన్నారు. రాయలసీమ అభివృద్ధికి దివంగత ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు కృషి చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక పోరాటం చేసైనా సరే మిషన్ రాయలసీమ అమలు చేసే బాధ్యత నాదే అన్నారు లోకేష్. రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పనకు గిట్టుబాటు ధరలు ఇచ్చి పంటలు కొంటాం అన్నారు. రాయలసీమ జిల్లాల పరిసరాలకు అనుగుణంగా పెట్టుబడులను, పరిశ్రమలను పెద్దఎత్తున తీసుకొస్తాయని హామీ ఇచ్చారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, మైనింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. సీమలో యుద్ధప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టుల పనుల పూర్తి చేస్తామని,కర్నూలు జిల్లాలో గుండ్రేవుల, సిద్దేశ్వరం వంటి ప్రాజెక్టుల పూర్తి చేస్తామన్నారు. వలస కార్మికులు వెతలను నివారిస్తామన్నారు. రాష్ట్రంలోని భూ ఆక్రమణలపై సిట్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశంలో 23 శాతం మామిడి ఏపీ నుంచే ఎగుమతి అవుతుంది. ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ తెచ్చినా రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రపంచానికి మామిడి మనం సరఫరా చేస్తాం. అందుకని పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేస్తాం. అధికారంలోకి వస్తే రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాం అన్నారు లోకేష్.

రాయలసీమను అభివృద్ధి బాట పట్టించేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన,వ్యవసాయ అభివృద్ధి పరిశ్రమలు స్థాపన, మౌలిక సదుపాయాలు, ఉపాధి,ఉద్యోగాలు కల్పనకు అవసరమైన కార్యాచరణ రూపొందించింది గత తెలుగుదేశం ప్రభుత్వం. వెనుకబడ్డ రాయలసీమలో వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి రాయల సీమ అభివృద్ధి కే పెద్ద పీట వేసింది.ఆర్థిక ఇబ్బందులతో సతమవుతూ కూడా రాయల సీమలో పారిశ్రామికాభివృద్ధికి చంద్రబాబునాయుడు విశేష కృషి చేశారు.గత ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయి, నాడు వలసలకు నిలయం అయిన అనంతపురం జిల్లా నేడు కొలువులకు నిలయంగా మారింది. నిత్యం కరువు జిల్లాగా పేరొందిన జిల్లా కార్ల ఖిల్లాగా మారింది.నాడు కరువు జిల్లా అనంతపురంలో కియా వంటి కార్ల పరిశ్రమ 11 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించడం చంద్రబాబు పట్టుదల,నిరంతర శ్రమే కారణం.చంద్రబాబు ఏర్పాటు చేసిన కియా కార్ల కంపెనీతో ఏపీ బ్రాండ్ మార్మోగుతుంది. మరి నాలుగేళ్లుగా జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు అయిందా?ఒక్క సాగునీటి ప్రాజెక్టు ను పూర్తీ చేశారా? నాలుగేళ్లలో రూ 7 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు తప్ప రాయల సీమ వాసిగా రాయలసీమను ఉద్ధరించింది ఏమిటో సీఎం జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. వ్యవసాయ భూములకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి సదుపాయం కల్పించి రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చి కరువు ప్రాంతమైన రాయలసీమను ఉద్యాన కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం.

నదుల అనుసందానంతో రాయల సీమకు సాగునీరు అందించి రత్నాల సీమగా మార్చడానికి గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కరువు కాటకాలతో మగ్గిపోయే రాయలసీమను కరువు రహిత సీమగా మార్చేందుకు గోదావరి, కృష్ణా జలాల అనుసంధానం ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాయలసీమ ప్రాంతానికి మళ్లించి ఆ ప్రాంతంలో కరువును రూపుమాపాలని ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి యుద్ద ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని అధికారులను,కాంట్రాక్టర్లను పరుగులు పెట్టించారు చంద్రబాబు. పోలవరం పూర్తయ్యేవరకు ఆగకుండా సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు మళ్లించి నీటివెతల నుంచి దూరం చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టును అతి వేగంగా పూర్తిచేసి వృధాగా పోతున్న గోదావరి జలాలను కృష్ణాకు తరలించి,డెల్టాకి వచ్చే నీటిని శ్రీ శైలంలో నిలిపి పోతిరెడ్డి పాడుద్వారా రాయలసీమకు 451 టీఎంసీలు నీటిని తరలించి రాయల సీమలో కరువు ప్రాంతాలను ఆదుకొన్నది గత ప్రభుత్వం.విభజన కారణంగా మిగులు జలాల ఆధారంగా నిర్మాణం చేపట్టిన తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులకు నీరు లభించని దుస్థితి నెలకొన్నది. అందుకే పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి కృష్ణా డెల్టాకు 80 టీఎంసీల నీటిని మళ్లించి డెల్టాకు వచ్చే నీటిని రాయలసీమకు సత్వరం మళ్లించి మిగులు జలాల ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టులకు నీటిని కేటాయించి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,తెలుగు గంగ,గాలేరు-నగరి,హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని పనులు పరుగులు పెట్టించారు చంద్రబాబు. హంద్రీ-నీవా పూర్తిచేసి చిత్తూరు జిల్లా కుప్పం వరకు తాగు, సాగు నీటిని అందించాలని, అలాగే గాలేరు-నగరి పూర్తిచేసి గండికోట నీటిని పులివెందుల వరకు నీటిని తరలించారు. గోదావరి జలాలు సద్వినియోగం చేసి రాయల సీమను ఆదుకొనేందుకు గోదావరి,పెన్నాను అనుసందానం ద్వారా 320 టీంసీలు గోదావరి జలాలు మళ్లించి రాయల సీమకు సాగు నీరు అందించేందుకు వైకుంటపురం ప్రాజెక్టుకు గత తెలుగుదేశం ప్రభుత్వం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే సమయంలో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపి వేసింది. మిగులు జలాలు,నికర జలాలు అడగబోమని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 2006 మార్చి2 న రాసిన లేఖ ఆంధ్రప్రదేశ్ కి శాపమైంది.

రాయలసీమ నాలుగు జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుపై గత తెలుగు దేశం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కొత్త పారిశ్రామికీకరణ విధానం ద్వారా రాయలసీమలో పరిశ్రమలు విస్తృతంగా నెలకొల్పి లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా గత ప్రభుత్వం పని చేసింది. రాయలసీమ ప్రాంతంలో సౌర విద్యుదుత్పాదనకున్న అవకాశాలను సద్వినివియోగం చేసుకొనే వైపు నిర్దిష్టమైన చర్యలు చేపట్టింది. రాయల సీమలో 4 వేల మెగావాట్ల హైబ్రిడ్ సోలార్,విండ్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు సుజ్లాన్ ఎనర్జీ యాక్సిస్ ఎనర్జీ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నది. అనంతపురంలో ఏర్పాటు చేయాలనుకొన్న ఈ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టు దేశంలోనే అతి పెద్దది. పారిశ్రామికంగా వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులు పెడితేనే పారిశ్రామికాభివృద్ధి చెందు తుందని,అందులో బాగంగానే పారిశ్రామిక ప్రగతికి అనువైన భూములు కూడా గుర్తించారు. విశాఖ-చైన్నై పారిశ్రామిక కారిడార్, బెంగుళూరు-చైన్నై పారిశ్రామిక కారిడార్‌కు మధ్యలో ఉన్న రాయలసీమ ప్రాంతం పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతంగా గుర్తించింది గత ప్రభుత్వం.నాలుగేళ్లుగా రాయల సీమలో జగన్ ప్రభుత్వం రాయలసీమ లో చేసిన అభివృద్ధి ఏమిటో, అభివృద్ధి చెయ్యడానికి చేసిన కృషి ఏమిటో శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు ప్రజల ముందు ఉంచాలి. రాయల సీమలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా? ఒక్క ఏకరాన్ని అయినా అదనంగా సాగులోకి తెచ్చారా ? రాయల సీమలో ఒక్క పరిశ్రమ తెచ్చారా?ఒక్కరికి ఉద్యోగం ఇచ్చారా? ఒక్క రోడ్డు నిర్మాణం చేశారా? ఏది ఏమైనా రాయలసీమలో వ్యవసాయం అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మిషన్ రాయలసీమ అభివృద్ధికి నారా లోకేష్ ప్రణాళిక రూపొందించడం అభినంద నీయం.ఇది రేపటి వెలుగులకీ ప్రస్తానం కాగలదు. రాయలసీమ అభివృద్ధికి లోకేష్ మిషన్ రాయలసీమ రూపొందించడంతో ఆ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చైతన్యరథం

# సమస్యలపై పోరాడి ప్రజలకు దగ్గర కావాలి!

**వేటాడకపోతే పులులు కూడా పిల్లులవుతాయ్**
**రాబోయే రోజుల్లో ఇన్‌చార్జిల వ్యవస్థ ఉండదు**
**ఢీ అంటే ఢీ అని పోరాడే వారికే పార్టీలో గుర్తింపు**
**పులివెందుల కార్యకర్తల సమావేశంలో లోకేష్**











పులివెందులలో టిడిపి గెలవకపోయినా ఎప్పుడూ చిన్న చూపు చూడలేదు.అన్ని నియోజకవర్గాల లాగే పులివెందుల ను అభివృద్ధి చేసాం.90 వేల మెజారిటీ లో గెలిపించినందుకు జగన్ పులివెందులకు చేసింది ఏమిటని టిడిపి యువనేత నారా లోకేష్ ప్రశ్నించారు.కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద పులివెందుల టిడిపి కార్యకర్తలు, నాయకులతో యువనేత లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... పులివెందులకు నీరు ఇచ్చింది టిడిపి.సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసాం.రాజకీయ అవకాశాలు కూడా ఎక్కువ కల్పించాం. ఎన్నో పదవులు ఇచ్చాం.జగన్ పాలనలో విపరీతంగా పన్నులు పెంచి ప్రజల్ని పీడిస్తున్నాడు.పులివెందుల ప్రజలు కూడా జగన్ బాధితులే.బాదుడే బాదుడు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు అనుకున్న మేర పులివెందులలో జరగలేదు.మనలో మార్పు రావాలి ప్రజలకి దగ్గర అవ్వాలి. ప్రజా సమస్యల పై పోరాడినప్పుడే ప్రజలు మనల్ని ఆశీర్వదిస్తారు.

**పులివెందులకు జగన్ చేసింది ఏమిటి?**

జగన్ సీఎం అయ్యాక పులివెందులకు ఒక్క పరిశ్రమ తీసుకొచ్చాడు? రోడ్లు వేసాడా? కోట్ల రూపాయలు మంజూరు చేశాను అంటున్నాడు. ఒక్క రూపాయి విడుదల చేసాడా?జయంతి, వర్ధంతి కి తప్ప జగన్ పులివెందులకు చేసింది ఎంటి? నా సూటి ప్రశ్న.సీనియర్. జూనియర్ల ను సమానంగా గౌరవిస్తా. కానీ పని చేసే వారికే పదవులు ఇస్తా.మీ బూత్ లో మెజారిటీ తెస్తేనే పదవులు ఇస్తాం. నాయకులు అందరూ నియోజకవర్గంలో అందుబాటులో ఉండాలి.కేసులకు భయపడి ఇంట్లో పడుకుంటాం అంటే ప్రజలు హర్షించరు. పోరాడిన వారికే ప్రజల మద్దతు ఉంటుంది.గ్రూప్ రాజకీయాలని ప్రోత్సహించం. భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం పులివెందుల లో పక్కగా నిర్వహించాలి.నియోజకవర్గంలో పనిచేయకుండా పదవులు అడగొద్దు.

**ప్రజాదరణ ఉంది, అంది పుచ్చుకోండి!**

తల్లి, చెల్లికి న్యాయం చెయ్యలేని వాడు పులివెందుల కు న్యాయం ఏమి చేస్తాడు? సొంత బాబాయ్ ని చంపేసిన వాడు జగన్. మిషన్ రాయలసీమ లో భాగంగా పులివెందులకు కూడా పరిశ్రమలు తీసుకొస్తాం. జగన్ మైక్రో ఇరిగేషన్ అంటూ హడావిడి చేశాడు. ఒక్క అడుగు ముందుకు వెయ్యలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులు, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. టిడిపి అధికారంలోకి ఉన్నప్పుడు ఎక్కువ శాతం పరిశ్రమలు అన్ని రాయలసీమ కే వచ్చాయి. వైసిపి అధికారంలోకి వచ్చాక నాడు - నేడు పేరుతో హడావిడి తప్ప పులివెందుల స్కూళ్ల లో కనీసం మౌలిక వసతులు లేవు.వందల కోట్ల తో రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశాడు జగన్. ఒక్క రోడ్డు కూడా పూర్తి చెయ్యలేదు. పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంలో వేయాల్సిన రోడ్లు పూర్తి చెయ్యలేదు.కనీసం అదనంగా ఒక్క ఎకరాకు సాగునీరు జగన్ అందించలేదు.

**పదవులిచ్చి గౌరవించాం!**

కడప జిల్లా లో టిడిపి కి పెద్ద ఎత్తున ఆదరణ ఉంది. దానిని నాయకత్వం అందిపుచ్చుకోవాలి. పులి వేటకి వెళ్లకపోతే పిల్లి అవుతుంది. టిడిపి నాయకులు అంతా పోరాడాలి. పులివెందుల లో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఏమి జరగడం లేదు. పులివెందులకు చెందిన నేతలకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చి గౌరవించాం. ఓడిపోయినా ఇంఛార్జ్ గా ఉండి పెత్తనం చెయ్యాలి అనుకుంటే ఇక కుదరదు. ఇంఛార్జ్ వ్యవస్థ రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నాం.టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టిన అధికారుల పై జ్యుడిషియల్ ఎంక్వైరీ వేసి సర్వీస్ నుండి తొలగిస్తాం.ఢీ అంటే ఢీ అనే వాళ్ళనే నేను గుర్తిస్తాను.





చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజల భాగస్వామ్యంతో నిర్దిష్ట కార్యక్రమం వంటి విప్లవాత్మక మైన పథకాలు తెచ్చి, మహిళలను మహారాణులుగా తీర్చి దిద్దేందుకు చంద్రబాబు మానిఫెస్టోతో శ్రీకారం
– కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

# వైసీపీ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా మార్చారు: కోండ్రు

వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం, మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేశారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ విలేకర్ల సమావేశంలో దుయ్యబట్టారు. జగన్ వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దుచేశారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పదిలక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచిన సీఎం జగన్‌కి రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెపుతారన్నారు. మహానాడు వేదికగా చంద్రబాబు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ ప్రజల జీవితాల్లో ఆనందం నింపుతూ భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చారన్నారు. మహిళల కోసం మహాశక్తి18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500 ఇంట్లో ఉండే మహిళలు ఎంత మంది ఉంటే అంతమందికీ ఆడబిడ్డనిధి.ఇంట్లో చదువుకొనే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ ఒక్కొక్కరికి 15 వేల చొప్పున ప్రోత్సాహకం,దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం.మహిళలు జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధన తొలగింపు, తాగునీటి కోసం మహిళలు ఎక్కడెక్కడి నుంచో నీరు మోసుకొంటూ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటింటికీ తాగునీటి కొళాయి కనెక్షన్, పేదవారిని జీవితాంతం పేదరికంలోనే ఉంచడం కాకుండా వారిని ధనికులను చేయడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తరహాలో ప్రజల భాగస్వామ్యంతో నిర్దిష్ట కార్యక్రమం వంటి విప్లవాత్మక మైన పథకాలు తెచ్చి మహిళలను మహారానులుగా తీర్చి దిద్దేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టి మానిఫెస్టోతో మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చెయ్యడం గర్వించదగ్గ విషయం అన్నారు. చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా, చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్న పదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను.పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించచిందన్నారు. సమర్థవంతమైన



ఆర్థిక విధానాలే నిజాయితీగల రాజకీయాలకు బాటలు అని నమ్మి, ఆర్థిక సంస్కరణల ద్వారా నిరూపించి చూపిన మొదటి ఆర్థిక రాజకీయవేత్త చంద్రబాబు అన్నారు.అనంతరం మానిఫెస్టో ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రాజాం నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు కోండ్రు పిలుపునిచ్చారు.

# మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళవలసిన బాధ్యత టిడిపి శ్రేణులపై ఉంది: కూన





రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా టిడిపి శ్రేణులు పోరాడాలని, భవిష్యత్తుకు గ్యారంటీ టిడిపి మేనిఫెస్టో పై జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు ఆముదాలవలస మాజీ శాసనసభ్యులు కూన రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆముదాలవలస నియోజక వర్గ టిడిపి పార్టీ శారద కళ్యాణ మండపంలో టిడిపి శ్రేణులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానాడులో టిడిపి ఐదు పథకాలపై మేనిఫెస్టోలో పొందుపరిచారని వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత టిడిపి శ్రేణులపై ఉందన్నారు. పేదలను ధనికులుగా మార్చే పథకం, మహిళ సాధికారికతకు దీపం పథకం, ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

## పాలకొండను మింగేసిన వైసిపి అనకొండలు!



వైసిపి అక్రమార్కులు కంటిపడితే చాలు కొండలు, గుట్టలు మాయమై పోతున్నాయి. ఇది కడప శివారు చలమారెడ్డిపల్లిలోని పాలకొండ. వైసిపినేతలు ఈ కొండను దాదాపు 6 కి.మీ. పొడవునా తవ్వేసి ట్రక్కు 5వేల చొప్పున అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. తాగునీరు, కరెంటు సహా ఎటువంటి మౌలిక సౌకర్యాలు లేని ఇదే ప్రాంతంలో పేదలకు సెంటుపట్టాలిచ్చి డబుల్ దోపిడీకి పాల్పడ్డారు. జలగన్న పాలనలో వైసిపి అనకొండల అడ్డగోలు దోపిడీకి ఇది జస్ట్ శాంపుల్ మాత్రమే.

# చంద్రబాబు నాయుడుతో కోళ్ల లలిత కుమారి భేటీ



విజయవాడ, టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్  మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గురువారం విజయవాడ ఉండవల్లిలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గములోని పార్టీకి సంబంధించిన కార్యక్రమాలపైన చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గములోని  పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నారని అభినందించినట్లు తెలియజేశారు. ఇక నుండి పార్టీ పరంగా చేపట్టే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా చేయాలని సూచించారని లలిత కుమారి చరవాణి ద్వారా విలేకరులకు తెలిపారు.



విద్యుత్తు బిల్లులు చూస్తే అటు రైతులకు, ఇటు వినియోగదారులకు భారీ షాకులు తగులుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్ అనకాపల్లి టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు.





శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జి కలమట వెంకటరమణబాబు ఆధ్వర్యంలో "భవిష్యత్తుకు గ్యారంటీ" అవగాహన కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కరణం శివ రామక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి సాగర్.. కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు మేనిఫెస్టో 'నభూతో నభవిష్యత్'

- మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు



గన్నవరం నియోజకవర్గ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ మండల పార్టీ ప్రెసిడెంట్ జాస్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రంలో మాజీ ఎంపీ, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని సంక్షేమం టిడిపి తోనే సాధ్యమవు తుందని, చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో నభూతో నభవిష్యత్ అని స్పష్టం చేసారు. అసలు దేశంలో సంక్షేమం అనేది మొదలు పెట్టిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. మహానాడు వేదికగా మహి ళలకు ఆర్థిక స్వాలంబన కోసం ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున "మహాశక్తి" పేరుతో ఆర్థిక సహాయం, మహిళలు రక్షణ కొరకు ప్రత్యేక చట్టం. బీసీలకు చరిత్రలో మెయిలు రాయి బీసీ రక్షణ చట్టం రూపకల్పన. యువతకు యువగలం పేరున 3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు , అన్నదాతకు ఆర్థిక ఆసరా "అన్నదాత" పేరుతో ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు ఆర్థిక సహాయం. విద్యార్థులకు భవిష్యత్తు భరోసా కోసం ఇంటిలో ఎంతమంది పిల్లలు వున్నా ప్రతి ఒక్కరికి 15 వేలు చొప్పున "తల్లికి వందనము" పేరున ఆర్థిక సహాయం. ప్రతి మహిళకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు "దీపం" పథకం కింద ఉచితం. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం. ఇంటింటికి మంచినీటి కొళాయి లక్ష్యంగా మంచినీటి పథకం. పేదవారిని ధనవంతులుగా చేశే ఏకైక లక్ష్యంతో నిరుద్యోగ యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యతను అందించి. ఆర్థిక తోట్పాటు కల్పించి వారిని మని వ్యాపారస్థులుగా, తీర్చి దిద్ది వారిని ధనవంతులుగా తీర్చి దిద్దడమే పూర్ టూ రిచ్ అనే కార్యక్రమం. చేపట్టబోతున్నారు. ఇది ట్రైలర్ మాత్రమే వచ్చే విజయదశ మికి పూర్తి స్థాయిలో భవిష్యత్ ప్రణాళిక విడుదల చేస్తాం. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన తెలుగుదేశం ప్రభు త్వం అన్న నందమూరి తారక రామా రావు, నారా చంద్ర బాబునాయుడు మాత్రమే. ఆ తరువాత ఎవరు ఏ కార్య క్రమాన్ని పెట్టిన అవన్నీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను కాపీ కొట్టినవే తప్ప వేరే కాదు అని తెలిపారు. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం గంజాయి ప్రభుత్వం. ఏ ప్రభుత్వంలో ఏది లేకపోయినా ఒక్క గంజాయి మాత్రం ఎక్కడ చుసినా దొరుకుతుంది. ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనం పాలంటే ప్రతి కార్యకర్త చిత్త శు ద్ధితో పనిచేసి చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్లి కరపత్రం రూపంలో ఇంటింటికి చేర్చి, పథకాల గురించి ప్రజలకు చెప్పి ఈ మోసపూరిత ప్రభత్వాన్ని సాగనంపే భాద్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని కొనకళ్ల నారాయణరావు కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, మండలపార్టీ

# మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తి పథకాలు



మహాశక్తి పథకాల కరప్రతాలను ప్రదర్శిస్తున్న మహిళలు

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాలతో సెంట్రల్ నియోజవర్గం తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో మహానాడు వేదిక సాక్షిగా మహాశక్తి పథకాన్ని ప్రవేశ పెట్టారు. మహాశక్తి పథకాలను మహిళలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చాక జిల్లాలో ఆర్టీసీ బస్సు సర్వీసు మహిళలకు ఉచితం అని అలాగే మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్‌లు ఉచితమని, అమ్మ నిధి కింద ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే చదువుకుంటాకి సంవత్సరానికి రూ.15,000 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి ఇలా మహిళలకు నెలకి రూ.1500 చొప్పున ఇవ్వడం జరుగుతుందని, ఇంటి నీటి పంపు ఉచితమని బాగా చదువుకుని ఉద్యోగం రాని యువకులకు 3000 చొప్పున ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ పథకాలన్నిటిని ప్రజలకు తెలియజేసే విధంగా సెంట్రల్ నియోజకవర్గం తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో పైపుల రోడ్డు సెంట్రల్ నుండి ఆర్టీసీ బస్సుల్లో తెలుగు మహిళలు ప్రయాణిస్తూ ముఖ్యంగా మహిళ అక్క చెల్లెమ్మలను, యువతని పెద్ద ఎత్తున చైతన్యపరచడానికి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని బలపరచాలని తెలియజేయడం జరిగిందన్నారు.

## 'పలకరింపు' కార్యక్రమంలో పాల్గొన్న సత్య ప్రభ రాజా



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గంలో "పలకరింపు' కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి మండలం, ములగపూడి గ్రామంలో పర్యటించిన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజాకు గ్రామ మహిళలు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభ మాట్లాడుతూ రాజా ఆశయాలకి. మీ అందరి ఆశలకి వారధిగా పనిచేస్తానన్నారు. ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎలాంటి వైషమ్యాలు లేకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీ 2వ వార్డు (గాంధీ పార్క్)లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నమ్మి ఓటు వేసిన ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ అభివృద్ధి పథంలో నిలిపే ఒకేఒక్క నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహానాడు వేదికగా ప్రకటించిన మిని మేనిఫెస్టో లోని దీపం పథకం నుంచి ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిధి క్రింద 18ఏళ్ళు నుంచి 59ఏళ్ల వరకు ప్రతి సోదరికి నెలకు 1500/- ల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పేరుతో ఏడాదికి ఒక్కొక్కరికి 15వేలు ఆర్థిక సాయంతో పాటు మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం. ప్రతి ఇంటికి త్రాగునీరు. రైతులకు ఏడాదికి 20వేల ఆర్థిక సాయం మరియు బిసి ల కోసం ప్రత్యేక చట్టం, నిరుద్యోగ యువతీ యువకులు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అందిస్తామని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టే వైసిపి నాయకులు మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు.



భవిష్యత్తుకు గ్యారెంటీ నియోజకవర్గ స్థాయి చర్చా వేదిక కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# కోడిగుడ్ల దాడిపై పోలీసుల వ్యాఖ్యలు పచ్చిబూటకం

**- టీడీపీ అధికారప్రతినిధి ఆనం వెంకటరమణా రెడ్డి**

"పొద్దుటూరులో నారాలోకేశ్‌పై కోడిగుడ్ల తో దాడి చేసిన వారిని పట్టు కోవడానికి రాష్ట్రపోలీసులకు వారంరోజులు పట్టింది. తమతో సెల్ఫీ దిగలేదన్నఅక్కసుతోనే ఇద్దరుయువకులు లోకేశ్ పై కోడిగుడ్లు విసిరారు అంటున్న పోలీసులవ్యాఖ్యలు పచ్చిబూటకంగా ఉన్నాయని టీడీపీ అధికారప్రతినిధి ఆనం వెంకటరమణా రెడ్డి దుయ్యబట్టారు. లోకేశ్‌పై టీడీపీ నేతలపై వైసీపీమూకలు, కిరాయి గాళ్లు ఎవరుదాడి చేసినా ఇలాంటి పిచ్చికథలే చెబుతారా అని ప్రశ్నించారు. చంద్రబాబుపై అమరావతిలో దాడిజరిగినప్పుడు అప్పటి డీజీపీ దాన్ని భావప్రకటన స్వేచ్ఛగా అభివర్ణించారు. అదే టీడీపీ వాళ్లు ఏదైనా దాడిచేస్తే వారిపై మాత్రం 307కింద హత్యాయత్నం కేసులుపెడుతున్నారు. ఎస్సీఎస్టీ అట్రాసిటీకేసులు పెడుతున్నారు. మరీ ఇంతఏకపక్షంగా పోలీసులు వ్యవహరించడం నిజంగా సిగ్గుచేటు. పోలీసులకు మీడియాఅన్నా, ప్రజలన్నా ఏమాత్రం బెరుకులేదు. లోకేశ్‌పై దాడిచేసినవారిని అప్పుడే మీడియా వారు ప్రజలకు చూపించారు. కానీ పోలీసులకుమాత్రం వారంపట్టిందన్నారు. రాష్ట్రంలో సామాన్యులకు, ప్రతిపక్షాలకు లా అండ్ ఆర్డర్ అమలుకాదు. వైసీపీనేతలు, కార్యకర్తలకోసం మాత్రమే అదిసక్రమంగా పనిచేస్తుంది. మరీ ముఖ్యంగా టీడీపీనేతలకు ఏంజరిగినా అది భావప్రకటనస్వేచ్ఛ కిందకే వస్తుంది. లేకపోతే ఏవోకట్టుకథలు అల్లుతారు. డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు అందరిదీ ఇదేతంతు. తమ విధినిర్వహణ ఏంటనేది పోలీసులు గుర్తించాలి. ప్రజలకోసం పనిచేయాలి గానీ, వ్యవస్థలపరువు తీసేవారికోసం చట్టాల్ని తుంగలో తొక్కవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు."



# 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అవగాహనా సదస్సు : చర్చా కార్యక్రమం

**- రైతులకు, మహిళలకు, యువతకు తెలుగుదేశం పార్టీతోనే న్యాయం : నూకసాని బాలాజీ**

**- సంక్షేమ ఫలాలు, రాష్ట్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన చంద్రబాబుతోనే సాధ్యం : గూడూరి ఎరిక్షన్ బాబు**

**- కలసికట్టుగా పార్టీ గెలుపునకు కృషి చేద్దాం : మన్నే రవీంద్ర**

**- ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలి : గుంటుపల్లి నాగేశ్వరరావు**



యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై చర్చా వేదిక మరియు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, ఇంచార్జ్ గుడూరి ఏరిక్షన్ బాబు, మన్నే రవీంద్ర , గుంటుపల్లి నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మినీ మేనిఫెస్టో ను ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని నేతలు కోరారు. పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబూ రాజేంద్రప్రసాద్ త్వరగా కోలుకోవాలి

**- రాజేంద్రప్రసాద్ ని పరామర్శించిన టీడీపీనేతలు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు**



గుండెనొప్పితో విజయవాడ రమేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబూ రాజేంద్రప్రసాద్ ని గురువారం టీడీపీనేతలు పరామర్శిం చారు. ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. రాజేంద్రప్రసాద్ ని పరామర్శించినవారిలో మాజీమంత్రి దేవినేని ఉమామహే శ్వరరావు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటుఅధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, పెనమలూరు ఇన్ ఛార్జ్ బోడె ప్రసాద్, జగ్గయ్యపేట ఇన్ ఛార్జ్ శ్రీరామ్ తాతయ్య, జేసీ నేతలువీరంకి గురుమూర్తి జంపన వీరశ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి సయ్యద్ అజమ్ తుల్లా, అనుమోలు ప్రభాకర్, వెలగపూడి శంకర్ బాబు, కోయ ఆనంద్, సింగంశెట్టి సుబ్బరామయ్య, బిర్రు ప్రతాపరెడ్డి, ముక్కా ధనుంజయ యాదవ్, సింగంశెట్టి దయాకర్, వల్లూరి కిరణ్, కోగంటి శ్రీను తదితరులు ఉన్నారు.



పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ మరియు రూరల్ మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సంపద సృష్టిస్తేనే భవిష్యత్తుకు గ్యారెంటీ

**- సంపద సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం**

**- అప్పులతో ఎల్లకాలం పథకాలను కొనసాగించలేరు**

**- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు**

అభివృద్ధి, ఆదాయం సంపద సృష్టించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించగలరని, తద్వారా భవిష్యత్తు గ్యారంటీ ఉంటుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో పార్టీ ఇంచార్జ్ బండారు సత్యానందరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో భవిష్యత్తు గ్యారెంటీ, మహానాడు మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాల గురించి విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పేదవాడి వెన్నంటి నిలిచే పథకాలివి! తెలుగుదేశం పార్టీ ప్రధాన ఆశయం జన సంక్షేమం. ఈ కారణంగానే వృద్ధులకు పింఛన్లు, రెండు రూపాయల కు కిలో బియ్యం పథకాలు అమలు చేసి సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఆ ఒరవడిని కొనసాగిస్తున్న చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ఇటీవలే రాజమహేంద్రవరం వేదికగా జరిగిన మహానాడులో "పూర్ టు రిచ్"లో భాగంగా ఆరు సంక్షేమ పథకాలను ప్రకటించింద న్నారు. సంపద పెంచడం ఎలాగో తెలిసిన వారికే సంక్షే మం విలువ, అమలు తెలుస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 'విజన్2020' తో సంపదసృష్టికి బీజం వేశారు చంద్రబాబు నాయుడు. అదే స్ఫూర్తితో నేడు 'విజన్ 2047' రూపొందించారు. "పూర్ టు రిచ్"పథకం ద్వారా మన రాష్ట్రంలో సంపదను సృష్టించి దానిని



పేదలకు పంపిణీ చేయాలనేదే చంద్రబాబు విజన్. సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందని సత్యానందరావు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి. జాబ్ క్యాలండర్ అని చెప్పి సాక్షి క్యాలండర్ ఇచ్చారు. వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు.. జీతాలు, పెన్షన్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం బట్టబయలైంది. ఇంకా ప్రజలు అమాయ కులనే ధీమాతో తాను ఏమి చెప్పినా నమ్ముతా రనుకుంటు న్నారు.అందులో భాగంగానే పేదలు-పెత్తందారులంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు.

చైతన్యరథం

# సామాన్యుడి నెత్తిపై విద్యుత్ ఛార్జీల భారం

## - టిడిపి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్



అసమర్థత, కమీషన్లకక్కుర్తి, నాసిరకం బొగ్గుకొనుగోళ్లతో జగన్మోహన్ రెడ్డి ఇప్పటికి 7సార్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపాడని, రూ.57వేల కోట్ల అదనపు భారాన్నిసామాన్యుడి నెత్తిమీద వేశాడని, ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమంకంటే, ఆయన ప్రజలనుంచి విద్యుత్ ఛార్జీలరూపంలో దోచుకుంటు న్నదే ఎక్కువని టీడీపీ శాసనసభ్యులు, పీ.ఏ.సీ ఛైర్మన్ పయ్యావులకేశవ్ తెలిపారు. తననివాసం నుంచి గురువారం జూమ్ ద్వారా ఆయన విలేకరులతో మాట్లాడుతూ "ట్రూఅప్ ఛార్జీలు, ఇంధనసర్ ఛార్జీలంటూ రకరకాలపేర్లతో నేరుగా యూనిట్ ధరలు పెంచకుండా సామాన్యుల్ని దోచు కుంటున్నారు. జగన్ పాలనలో సామాన్య, పేద, మధ్యతరగతివర్గాల విద్యుత్ వాడకం పెరగలేదు. కానీ విద్యుత్ ఛార్జీలభారం మాత్రం ఎక్కువైందన్నారు. తక్కువధరకు విద్యుత్ లభిస్తున్నా దాన్నికాదని ప్రభుత్వం అధికధరకు తమకు అనుకూలంగా ఉండేవారినుంచి కొంటోంది. దానివల్ల సామాన్యప్రజలతో పాటు విద్యుత్ డిస్కంలు కూడా భారీభారాన్ని మోయాల్సిన పరిస్థితి. నాసిరకం బొగ్గుకొని దాంతో విద్యుత్ తయారుచేయడం వల్ల పదేపదే థర్మల్ కేంద్రాల్లో సాంకేతికసమస్యలు తలెత్తుతున్నాయి. దాంతో విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయి. హిందుజాసంస్థ నుంచి ఈప్రభుత్వం ఒక్కయూనిట్ విద్యుత్ కొనకపోయినా, ఒప్పందంప్రకారం ఆసంస్థకు అప్పనంగా రూ.2,200కోట్లు చెల్లిం చాల్సిన పరిస్థితి. ఈ చెల్లింపులకు సంబంధించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసే అవకాశమున్నాకూడా ప్రభుత్వం డబ్బుచెల్లించడానికే సిద్ధపడింది. కేవలం తమకు వస్తున్నకమీషన్లకోసమే ప్రభుత్వం హిందుజా సంస్థకు ఊరికే దోచిపెడుతోందన్నారు. హిందుజా సంస్థనుంచి విద్యుత్ కొనకుండా, కమీషన్లకోసం బయట అధిక ధరకు విద్యుత్ కొని, ఇటుహిందుజాసంస్థకు, అటుబయటసంస్థకు డబ్బులు క డుతున్నారు. అలానే ఇండోస్ సోలార్ సంస్థ విషయంలోకూడా ప్రవర్తిస్తున్నారు. ఒక యూనిట్ విద్యుత్ కొంటూ, రెండుయూనిట్లకు డబ్బు చెల్లిస్తున్నా రన్నారు. 2020 ఫిబ్రవరి నుంచి 2022 నాటికే ప్రభుత్వం రూ.18వేలకోట్ల భారాన్నిప్రజలపై మోపింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్పులు, హిందుజా సంస్థకుచెల్లిస్తున్న మొత్తం కలిపితే జగన్మోహన్ రెడ్డి 4ఏళ్లలో రూ.57వేల కోట్లభారం ప్రజలపై వేశాడు. స్మార్ట్ మీటర్ల పేరుతో జగన్ ప్రభుత్వం భారీదోపిడీకి తెరలేపింది. రాబోయే 5 నుంచి 7 సంవత్సరాల్లో మీటర్లపేరుతో విద్యుత్ వినియోగదారులు అదనంగా దోపిడికి గురికాబోతున్నారు.

భారతదేశంలో ఏరాష్ట్రం పెంచనివిధంగా ఏపీ మాత్రమే భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచింది. ఇప్పటికే మే, జూన్, జూలై నెలల్లో ప్రజలపై భారీగా విద్యుత్ ఛార్జీల వడ్డన జరిగింది. 2020 ఫిబ్రవరి నెలలో జగన్ ప్రభుత్వం ప్రజలపై రూ.1300కోట్లు, 2020 మే నెలలో రూ.1500కోట్లు, 2021లో కిలో వాట్‌కు రూ.10చొప్పున పెంచి, విద్యుత్ వినియోగదారులపై రూ.3,542 కోట్లభారం వే శారు. 2014-19సంవత్సరాల ట్రూఅప్ ఛార్జీలపేరుతో రూ.3,669కోట్లు, 2022 ఏప్రియల్ శ్లాబ్ ల్లో మార్పులపేరుతో రూ.4,300కోట్లు, ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ పేరుతో రూ.700కోట్లు, 2021-22కి సంబంధించి విద్యుత్ కొనుగోళ్ల సర్దుబాటుపేరుతో రూ.3,000కోట్ల భారం వేశారు. ఈరకంగా ప్రభుత్వం రూ.18వే లకోట్ల భారం ప్రజలపైమోపితే, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్పులతో రూ.36వే లకోట్లు, హిందుజాసంస్థకు చెల్లించే రూ.2,200కోట్లుకలిపి మొత్తం రూ.57వేల కోట్లభారాన్ని విద్యుత్ వినియోగదారులపై వేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 ఏళ్లలో జగన్ ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్ ఉత్పత్తిపెంచిందా అని ఆయన ప్రశ్నించారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు రాష్ట్రం 22వేల మిలియ న్ యూనిట్ల విద్యుత్ లోటులోఉంది. చంద్రబాబు ఆలోచనలు, ఆయన చేపట్టి న విద్యుత్ సంస్కరణలతో 2019నాటికి రాష్ట్రం మిగుల్ విద్యుత్ లో నిలిచింది. 9వేల మెగావాట్ల ఇన్ స్టాల్డ్ కెపాసిటీని 19వేలమెగావాట్లకు పెంచడం జరిగింది. 4 ఏళ్లలో జగన్ ప్రభుత్వం ఒక్కమెగావాట్ విద్యుత్ ని అదనంగా తయారుచేసింది లేదు.

డబ్బుసంపాదనతప్ప ప్రభుత్వానికి విద్యుత్ రంగం, వినియోగదారుల ఆలోచన పట్టడంలేదు. రాష్ట్రంలో తక్కువధరకు విద్యుత్ లభిస్తున్నా, దాన్నికాద ని కమీషన్లకోసమే బయటనుంచి అధికధరకు కొంటున్నారు. కేంద్రప్రభుత్వ సంస్థ లనుండి కూడా విద్యుత్ కొనడంలేదు. ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సవాల్ చేస్తున్నానన్నారు.

2014 నుంచి 2019వరకు ఒక్కోకుటుంబం సరాసరిన చెల్లించిన విద్యుత్ ఛార్జీ ఎంత..ఈ 4ఏళ్లలోచెల్లించిన విద్యుత్ ఛార్జీఎంతో ప్రభుత్వం బయటపెట్టగలదా అని ఆయన అడిగారు. 2014 నుంచి 2019వరకు రాష్ట్రంలోనిఒక్కో కుటుంబం సరాసరిన ఎంత విద్యుత్ ఛార్జీలు చెల్లించింది? జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ ఇప్పటి వరకు ఎంతచెల్లించిందో బయటపెట్టగలరా అని ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నాం. ఇద్దరున్నకుటుంబమైనా, పదిమందిసభ్యులున్న కుటుంబమైనా, ఏకుటుంబమై నా టీడీపీహయాంలో ఎంతవిద్యుత్ బిల్లుకట్టింది, ఇప్పుడు ఎంత బిల్లుకడుతోందో చూస్తే విద్యుత్ రంగంలో జగన్మోహన్ రెడ్డిసాగిస్తున్న దోపిడీ బట్టబయలవుతుంది . 8వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ అదానీసంస్థకు కట్టబెట్టినదానిలో అవినీతికి తెరలేపారు. హైకోర్టుజోక్యంతో ప్రజలపై రూ.లక్షకోట్లవరకు భారం పడకుండా నిలిచిపోయింది. 5 ఏళ్లపాలనలో తెలుగుదేశం ప్రభుత్వం పైసా విద్యుత్ ఛార్జీ పెంచలేదు. గత ఐదేళ్లలో ఒక్కోకుటుంబం ఎంతవిద్యుత్ ఛార్జీచెల్లించింది..జగన్ వచ్చినప్పటినుంచీ 4ఏళ్లలో ఎంత చెల్లిస్తోందో చెబితే వాస్తవాలు తెలుస్తాయి. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెట్రోల్ డీజిల్ ధరలపై బాదుడేబాదుడు అన్నాడు. ఇప్పుడు రాష్ట్రం లో పెట్రోల్ డీజిల్ ధరలు ఎంతున్నాయి? బయటిమార్కెట్లో జగన్ ప్రభుత్వం అధి కధరలకు విద్యుత్ కొంటోంది అని మేంచెప్పడంలేదు.

ఎన్.డీ.పీ.సీ నుంచి ఏపీకి రావాల్సిన విద్యుత్ వాటా 244 మెగావాట్లు, ఎన్.డీ.ఈ.సీ.ఎల్ (వల్లూరు) 86మె గావాట్లు, ఎన్.డీ.పీ.ఎల్ (తమిళనాడు) నుంచి 121మెగావాట్లు, ఎన్.ఎన్.టీ.ఎస్ నుంచి 52మెగావాట్లు ఇలావివిధసంస్థలనుంచి రాష్ట్రానికి దగ్గరదగ్గరగా 500మెగా వాట్ల విద్యుత్ రావాల్సి ఉంది. దీన్నివాడుకునే ప్రయత్నాలు చేయ కుండా ప్రభు త్వం బయటిమార్కెట్లో అధికధరకు ఎందుకు కొంటోంది. గతంలో పవన విద్యుత్ ఉత్పత్తి ఆపేసి, ఓపెన్ మార్కెట్ ఎక్ఛేంజ్ లో కొన్నారు. ఎందుకు కొన్నారంటే సమాధానంలేదు. హిందుజాసంస్థనుంచి విద్యుత్ కొనకుండా, బయటమార్కెట్లో కొనడంతో ఆ సంస్థసుప్రీంకోర్టుకు వెళ్లడంతో సంస్థతోలాలూచీపడి అప్పనంగా ఊరికే డబ్బుచెల్లిస్తున్నారు. ఇలాంటినిర్ణయాలతో ప్రజలపై భారంపడుతోంది. ప్ర జలు రోడ్లపైకి వస్తేనే ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నట్టుకాదు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యా లకు టీడీపీప్రభుత్వం విలువఇచ్చిందికాబట్టే ప్రజలు తమగళం వినిపించారు. ఇప్పుడు ప్రజల్ని ప్రజాస్వామ్యాన్ని అధికారంతో అణచివేసే ప్రయత్నాలు చేస్తు న్నారు. ఓట్లువేసే సమయానికి ప్రజలు ప్రభుత్వానికి ఎలా బుద్ధిచెప్పాలో అలా చెబుతారు. జీవో-1ద్వారా రోడ్లపై రాకూడదని ప్రతిపక్షాలను నిలువరిస్తున్న ప్రభు త్వం, ప్రజాస్వామ్యఉద్యమాలపై ఎలాంటి ఆంక్షలు, అడ్డంకులు ఉండవని ఒక వారం వెసులుబాటువస్తే ప్రజలు రోజులతరబడి రోడ్లపైనే ఉంటారు. అన్నివర్గాల ప్రజలు రోడ్లపైనే వండుకొని తిని, అక్కడేపడుకొని ప్రభుత్వానికి చెప్పాల్సిన విధంగా బుద్ధిచెబుతారు." అని పయ్యావుల స్పష్టంచేశారు.







తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెనాలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలి ఎన్.వి.ఆర్ కన్వెన్షన్ హాల్లో జరుగుచున్న భవిష్యత్తుకు గ్యారెంటీ విస్తృతస్థాయి సమావేశం.

చైతన్యరథం

# మహానాడు టిడిపి పథకాలతో జగన్ ప్రభుత్వానికి చీకటి రాత్రులు






**- వేమూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రులు నక్కా ఆనంద్ బాబు , ఆలపాటి రాజేంద్రప్రసాద్**

వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద వేమూరు నియోజకవర్గ నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమంలో మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, టీడీపీనేతలు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు. మహానాడులో టీడీపీఅధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారెంటీ టీడీపీ ప్రిలిమినరీ మేనిఫెస్టోపై మాజీమంత్రి నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో వేమూరు నియోజక వర్గం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు గారు మాట్లాడిన వివరాలు ఆయన మాటల్లోనే క్లుప్తంగా...!

"మహానాడులో చంద్రబాబు ప్రకటించిన పథకాల్ని గ్రామస్థాయికి తీసుకెళ్లి, ప్రజలకు అవగాహనకల్పించి, వారిమనసులు చూరగొనాల్సిన బాధ్యత టీడీపీ కుటుంబసభ్యులందరిపై ఉంది. టీడీపీ ప్రజలకోసం ప్రకటించిన పథకాలు.. జగన్ ప్రభుత్వానికి చీకటి రాత్రుల్ని మిగిల్చాయని చెప్పకతప్పదు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో విడుదలచేసిన టీడీపీ మేనిఫెస్టో అమలు సాధ్యమేనని. దీనిపై ఎలాంటి అనుమానాలున్నా, వైసీపీనేతలు ప్రజలసమక్షంలో బహిరంగచర్చకు వస్తే వారి సందేహాలను పటాపంచలు చేస్తాం. ట్రైలర్ మేనిఫెస్టోకే సీఎం జగన్ కి చెమటలు పడుతున్నాయి. అసలు సినిమా వస్తే జగన్, అతని ప్రభుత్వపరిస్థితేమిటి? ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీ పాలనతోనే సాధ్యం.

5 కోట్లఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇస్తూ.. తెలుగుదేశంపార్టీ మినీ మేనిఫెస్టో విడుదలచేసింది. మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతో పాటు ఇతరసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిది ద్దటానికి తెలుగుదేశం తొలి అజెండా ప్రకటించింది. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయ మనే పునాదులపై ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాల పై 'భవిష్యత్ కు గ్యారంటీ' పేరుతో టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు, మహానాడులో ప్రణాళికప్రకటించారు.

**1. మహాశక్తి పథకం.**

తెలుగుదేశం ప్రభుత్వం రాగానే 18 ఏళ్లు నిండిన ప్రతిఆడబిడ్డకు "ఆడబిడ్డనిధి" కింద నెలకు రూ.1,500లు, 'తల్లికి వందనం' పథకం కింద ప్రతిఇంట్లో ఎంతమం ది చదువుకునేపిల్లలుఉంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ. 15,000లు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, జిల్లాలపరిధిలో ఆర్టీసీబస్సుల్లో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం పథకాలతో మహిళలకు టీడీపీ మహాశక్తిని అందించబోతోంది.

**2. యువగళం :**

భవిష్యత్ పై దిగులుతో నైరాశ్యానికి గురవుతున్న యువత జగన్ రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారన్న భయంతో, ఈ దుష్టప్రభుత్వం వారిని మత్తు, మాదకద్రవ్యాల్లో ముంచడానికి ప్రయత్నిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో మెజారిటీ యువత మాదకద్రవ్యాలు, గంజాయికి బానిసలై వారి బంగారు భవిష్యత్ ను నాశనం కోల్పోయారు. ధనార్జనే ధ్యేయంగా మాదకద్రవ్యాలు, గంజాయిని పెంచిపోషిస్తున్నపాలకులు యువతను నిర్వీర్యం చేస్తున్నారు. జగన్ పాలనలో గంజాయి అక్రమరవాణాలో ఏపీ దేశంలోనే తొలిస్థానంలో ఉందని ఎన్సీబీ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో నివేదిక చెబుతోంది. మత్తుకు బానిసలై 2020 లోనే 358 మంది నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న రాష్ట్రయువతకు ఆశ, భరోసాలను కల్పిస్తూ, వారికి అండగా నిలిచేందుకు చంద్రబాబునాయుడు 'యువగళం' పేరుతో హామీలను ప్రకటిం చారు. నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.3వేల నిరుద్యోగ భృతి ప్రకటిం చారు. పెద్ద ఎత్తున యువతకు లబ్ధికలిగేలా 5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన. చంద్రన్న హామీతో రానున్న ఎన్నికల అనంతరం రాష్ట్రయువతకు నవోదయం.

**3. అన్నదాత పథకం :**

ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం ప్రకటించారు. వైసీపీప్రభుత్వ దిక్కుమాలిన విధానాలతో అన్నదాత నిత్యం ఆటుపోట్లకు గురవుతున్నాడు. జగన్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి రైతన్నను రోడ్డునపడేస్తే, వ్యవసాయాన్ని పూర్తిగా దెబ్బతీసింది. అన్నంపెట్టే రైతన్నకు నిరంతరం తానుఅండగా ఉండాలనంటూ మనచంద్రన్న ముందడుగు వేయడం శు భపరిణామం. దానిలోభాగంగానే 'అన్నదాత' పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 ఆర్థిక సాయం చేయనున్నారు.

**4. ఇంటింటికి రక్షిత త్రాగునీరు :**

రక్షిత మంచినీటి అవశ్యకత ప్రతిమనిషికి ఎంతో అవసరం. జగన్మోహన్ రెడ్డి పాలనలో మద్యంఏరులైపారుతోందికానీ, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందడంలేదు. ఏలూరులోకలుషిత జలాలుతాగి వందలాదిమంది ఆసుపత్రుల పాలయ్యారు. ఇలాంటి నిర్లక్ష్యాలను గమనించిన చంద్రన్న సామాన్యుని శ్రేయస్సు కోరి ఇంటింటికి సురక్షిత మంచినీరు అందిస్తామని హామీఇచ్చారు. ఈ హామీ అమలుతో ప్రజలకు ఆరోగ్యరక్షణతో పాటు రాష్ట్రఆర్థికప్రగతి మెరుగుపడుతుంది.

**5. బీసీలకు రక్షణ చట్టం :**

వెనుకబడిన తరగతుల ప్రజల ఉచ్ఛ్వాసనిశ్వాసాల నుండి పుట్టినపార్టీ తెలుగుదేశం. బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రోత్సహించి, వారికికొత్త జీవితాలు అందించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కే దక్కుతుంది. చంద్రబాబుగారి హయాంలో బీసీలు సామాజికంగా, ఆర్థికంగా అగ్రవర్ణాలతో సరిసమానంగా జీవించారు. అలాంటి బీసీలను జగన్మోహన్ రెడ్డి తనకాలికింద చెప్పుల్లా చూస్తూ, వారినినిత్యం వేధిస్తూ, వారిమాన, ప్రాణాలు హరిస్తున్నాడు. రాష్ట్రప్రజానీకంలో సగభాగమైన బీసీల ఉన్నతికి, రాజకీయ, ఆర్థిక సాధికారతకు వారి ధన, మాన, ప్రాణాలు రక్షణకు తెలుగుదేశం పునరంకితమవుతోంది. వారి అభివృద్ధికి గతంలో ఎంతో కృషిచేసిన టీడీపీ.. బీసీలకు జగన్ చేసిన భారీ నష్టాన్ని, తీరని అన్యాయాన్ని చూసిచలించి వెనుకబడిన తరగతుల రక్షణ, ఉ న్నతికోసం చంద్రబాబు నాయుడుగారు బీసీల రక్షణచట్టం, తీసుకొస్తామని హామీ ఇచ్చారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి సరిపడినన్ని నిధులు కేటాయించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకోసం ప్రత్యేక చట్టం తీసుకురానున్నారు. బీసీసంక్షేమ పథకాల అమలుతోపాటు, సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా చట్టపరమైన రక్షణ కల్పించనున్నారు. భౌతికదాడులు హత్యలు, అత్యాచారాల వంటి చర్యలతో బీసీల అస్తిత్వం దెబ్బతినకుండా రక్షణ కల్పించనున్నారు.

**6. పేదలు ధనికులుగా... (పూర్ టు రిచ్) :**

సమాజంలోని రెండు ప్రధాన వర్గాలు... పేదలు, ధనికులు, తరతరాలుగా భూమి, పెట్టుబడి, విద్య, నిర్వహణసామర్థ్యం వంటి ఉత్పాదక వనరులను తమ గుప్పిట్లో ఉంచుకున్న ధనికులు మరింత ధనికులవటం, పేదలు మరింత పేదరికంలోకి కూరుకుపోవటం జరుగుతోంది. ఈ పరిణామాన్ని గుర్తించిన తెలుగుదేశంపార్టీ అధినేత పేదల సాధికారితపై దృష్టి పెట్టి ఆర్థిక ప్రగతితోపాటు వచ్చే అవకాశాలను పేదలు అందిపుచ్చుకునేలా పలుపథకాలు, సంస్కరణలు ఇప్పటికే అమలుచేశా రు. ఆ కోవలోనే నవ్యాంధ్రలోని దళిత, గిరిజన మరియు వెనుకబడిన తరగతుల ఉన్నతిపై ప్రత్యేక దృష్టి సారించారు. అందుకోసం రూపొందించిన కార్యక్రమమే పేదల్ని ధనికుల్నిచేయడం. సమావేశంలో రాష్ట్రస్థాయి నాయకులు, పార్లమెంట్ కమి టీనాయకులు, నియోజ కవర్గ పరిశీల కులు, నియోజకవర్గ అనుబంధ సంఘా లనాయకులు, మండలపార్టీ అధ్యక్షులు, గ్రామ స్థాయి నాయకులు, క్లస్టర్ యూనిట్ , బూత్ ఇన్ ఛార్జ్ లు వేమూరు నియోజకవర్గ టీడీపీనేతలు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్



తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్లి, చంద్రబాబు ప్రకటించిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. గురువారం అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "భవిష్యత్తు కు గ్యారెంటీ" కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయిలో చర్చా కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల రాజమండ్రి లో జరిగిన మహానాడు కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని కలిగించిందని అన్నారు. ఐదు కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మొదటివిడత మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల జీవితాలు సుఖసంతోషాలతో, ఆనందంతో ఉండేందుకు వీలుగా ఉందని అన్నారు. మహాశక్తి పథకం ద్వారా రాష్ట్రంలో గల మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళా బావుంటే ప్రతి గృహం సంతోషంతో ఉంటుందనే ఉద్దేశంతో 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి 'ఆడబిడ్డ నిధి' క్రింద ప్రతి నెల 1500 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొకరికి ఏడాదికి 15 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. 'దీపం' పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలో ప్రయాణించే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని, రాష్ట్రంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలుపుతూ వారికీ ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి క్రింద ప్రతి నెల మూడు వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. రైతులుకు 'అన్నదాత పథకం' క్రింద ప్రతి ఏడాది పంటకు ఆర్థిక సహాయంగా 20 వేలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గల బిసిలను ఒక రక్షణ చట్టం తీసుకొచ్చి వారికీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. మహానాడు లో నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మొదట విడత మేనిఫెస్టో చూసాక తాడేపల్లి నుంచి గ్రామస్థాయి వరకు వైకాపా నాయకుల వణుకు మొదలైందన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించే సమయంలో ప్రజలతో మమేకమై నాలుగున్నరేళ్ళలో వైసీపీ చేసిన ప్రజా వ్యతిరేక పరిపాలన తెలుపుతూ, గతంలో తెదేపా చేసిన అభివృద్ధిని తెలియ పరచాలని అన్నారు. రానున్న 9 నెలలు తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన హామీలు నెరవేర్చడం చంద్రబాబు నాయుడుకి చాలా సులభతరం అని, ఆయనకు ఆర్థిక వనరులు ఎలా సమకుర్చుకోవలో తెలుసని, అప్పులు తెచ్చి కాకుండా, సంపదను సృష్టించి పథకాలు అమలుపరుస్తారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అడ్డదారిలో లిక్కర్, ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలపై దోచుకుంటున్న డబ్బులను ఉపయోగిస్తే చాలు చంద్రబాబు పెట్టిన మేనఫెస్టో నెరవేర్చడం అయిపో తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కార్యదర్శి కర్రా సుధాకర్, రైతు నాయకులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, మత్స్యకార సంఘం నేత లఖనం నాగాంజనేయులు, బండే రాఘవ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు భరోసా

- టీడీపీ మంగళగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం
- మేనిఫేస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపు



ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా టీడీపీ రూపొందించిన మేనిఫేస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నందం అబద్దయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు టీడీపీ మేనిఫేస్టోపై చర్చించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫేస్టోపై విస్తృత చర్చ జరుగుతుందన్నారు. ఎన్నికల వరకు నాయకులు, కార్యకర్తలంతా ప్రజల్లోనే ఉండాలన్నారు. తొలివిడత మేనిఫేస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు, వ్యవస్థలకూ నష్టం కలిగిందన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం 25 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయినట్లు చెప్పారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రైతు సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి రూ. 15 వేల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తామని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు రూ. 1500 చొప్పున వారి ఖాతాల్లో వేస్తామన్నారు. సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిల ద్వారా సురక్షిత నీరు అందజేస్తామన్నారు. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 20 వేల రూపాయలు ఖాతాల్లో వేస్తారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు రూ. 3 వేల నిరుద్యోగభృతి ఇస్తామన్నారు. బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, పార్థసారథి, వల్లభనేని వెంకట్రావు, కేశంనేని శ్రీఅనిత మరి కొంతమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తిరువూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ పై చర్చా వేదిక" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లలని నియోజకవర్గ నేతలకు సూచించారు.



పెడన నియోజకవర్గం కార్యాలయం నందు పెడన ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు పాల్గొన్నారు.

# టిడిపి మినీ మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు









- విజయవాడలో మినీ మేనిఫెస్టో విజయవాడ అవగాహన సదస్సు
- వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర

టీడిపి మిని మేనిఫెస్టోతో వైసిపికి వణుకు మొదలైంది. రానున్న ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ విజయాన్ని ఆపడం ఎవరివల్ల కాదని. రాష్ట్రంలోనే మొట్టమొదట తెదేపా గెలిచే సీటు విజయవాడ తూర్పు అని రానున్న ఎన్నికల్లో గద్దె గెలుపు నల్లేరుపై నడకేనని పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి కొల్లు రవీంద్రలు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశపెట్టిన మిని మ్యానిఫెస్టోపై గురునానక్ రోడ్డులోని ఎన్.ఏ.సి కళ్యాణమండపంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నేతృత్వంలో తూర్పు తెదేపా శ్రేణులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశానికి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు ఇస్రం డానియేలు అధ్యక్షత వహించారు. అనంతరం మ్యానిఫెస్టోపై ముద్రించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ ప్రత్యర్థి పార్టీల వారు, వైకాపా ఎమ్మెల్యేలు కూడా అభిమానించే నాయకుడు ఏకైక నాయకుడు గద్దె రామమోహన్ అని అటువంటి నాయకుడు ఉండటం విజయవాడ తూర్పు నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు సైతం విజయవాడ తూర్పులో గద్దె రామమోహన్ ను ఓడించడం కష్టమని అనుకుంటున్నారని. వారు అనుకునే విధంగానే పార్టీ శ్రేణులు కూడా గతంలో కంటే అత్యధిక మెజార్టీతో గద్దెను గెలిపించుకొని రాష్ట్ర స్థాయిలో రికార్డు మెజార్టీ సాధించాలన్నారు. తూర్పు నియోజకవర్గంలో వైకాపా తరుపున అక్రమ సొమ్ముతో కోట్లాది రూపాయలకు పడగలెత్తిన వ్యక్తి గద్దెపై గెలవాలని దింపుడు కళ్లెం ఆశతో నక్కజిత్తుల ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. జగన్ బాబాయి వివేక కేసులో జగన్ ఆయన కుటుంబ సభ్యులు సేఫ్ గా లేరని. వివేకా కేసులో జగన్కు విముక్తి కలగలేదని వారిని ఏ క్షణాన సి.బి.ఐ పిలుస్తోందో అనే భయంతో జగన్ ఆయన సతీమణి భారతి తాడేపల్లి ప్యాలెస్లో భయపడుతూనే ఉన్నారన్నారు. జగన్ దంపతులకు కేసు భయంకు తోడు ఇటీవల జరిగిన మహానాడు సభ విజయవంతం కావడం, మిని మ్యానిఫెస్టోతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా ఉందన్నారు. మహానాడులో ఈదురు గాలులు, విపరీతమైన వర్షం వచ్చినా ఒక్క కార్యకర్త కూడా చెక్కు చెదరకుండా నిలబడ్డారని. అది తెదేపా శ్రేణుల నిబద్ధతకు నిదర్శనమన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని దాంతోనే తెదేపా పెంతందార్ల పార్టీ అని, వైకాపా పేదవాల పార్టీ అంటూ నాటకాలు ఆడుతున్నారని. బెంగుళూరులో, తాడేపల్లిలో, చెన్నై, హైదరాబాద్, ఇడుపులపాయలతో పాటు పలు ప్రధాన నగరాల్లో ప్యాలెస్లు ఉన్న జగన్ ఏ విధంగా పేదవాడు అవుతాడన్నారు. పేదలకు చంద్రబాబు కట్టించిన టిడ్కో ఇళ్ళు ఇవ్వడానికి మనస్సు ఒప్పని జగన్ పేదలపక్షపాతి ఎలా అవుతాడని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. జగన్ పాపాలు పెరిగిపోయాయని. అతని పతనం మొదలైందని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకోక పోతే భావితరాల భవిష్యత్తుతో పాటు రాష్ట్రం కూడా సర్వనాశనం అయిపోతుందన్నారు. ప్రపంచంలోనే ఉ న్నత నగరాల్లో హైదరాబాద్ నిలిచిందంటే అది చంద్రబాబు పని విధానానికి నిదర్శనమన్నారు. కొండల్లో, గుట్టల్లో ఉన్న ప్రాంతాన్ని ప్రపంచ పటంలో ఉంచేలే 2020 విజన్ తో హైదరాబాదు అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి మ్యానిఫెస్టోపై రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా విజయవాడ తూర్పులోనే అవగాహన సదస్సు జరుగుతుందని, ఈ స్ఫూర్తితో అన్ని నియోజకవర్గాల్లో కూడా ఇటువంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. బి.సిలను జగన్ ప్రభుత్వంలో అణచివేసిందని, ఎంతో మంది బి.సి నాయకులను పొట్టన పెట్టుకున్న దాష్టిక ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. అటువంటి బి.సిలకు రక్షణ కల్పించేదుకు, భద్రత కల్పించేందుకు చంద్రబాబు బి.సి చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. వివిధ కంపెనీలలో యువతకు 20 లక్షల ఉద్యోగలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం ద్వారా యువతకు భద్రత కల్పించినట్లైందన్నారు. మహిళలకు మహాశక్తి పేరుతో ఆడపడుచులకు చంద్రబాబు ఒక అన్నగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజలను ఏమార్చేందుకు రాష్ట్ర ఖజానాలో డబ్బులులేవని, ఈ పథకాలు ఎలా ఇస్తారని, అది సాధ్యం కాదంటూ వైకాపా వారు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. గురువారం రాత్రి చంద్రబాబుతో తనకు వన్ టూ వన్ సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో ఈ పథకాలు ఏ విధంగా అమలు చేయబోతున్నాము అనే దానిపై వివరణ ఇచ్చారన్నారు. గతంలో వైకాపా వారు వాలెంటీర్ల ద్వారా చంద్రబాబు గెలిస్తే ప్రస్తుతం ఇచ్చే పథకాలు తీసివేస్తారంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని. కాని చంద్రబాబు వైకాపా ఇచ్చేదానికంటే అధనంగా మ్యానిఫెస్టోలో ప్రకటించడంతో వైకాపా వారికి వెన్నులో వనుకు మొదలైందన్నారు. ఇది మిని మ్యానిఫెస్టో మాత్రమేనని, దసరాకు అసలు సినిమా మొదలవుతుందన్నారు. జగన్ ఇచ్చిన హామీ ప్రకారం అమ్మఒడి ఎంత మంది పిల్లలు చదివితే అంత మందికి ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఒక్కరికే పరిమితం చేశారని, అది కూడా రూ.13 వేలు మాత్రమే అన్నారు. 45 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ ఇస్తానని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని అటువంటి ఎన్నో అబద్దాలు చెప్పారన్నారు. రాజధాని అమరావతి విషయంలోను వివేకా హత్య కేసులోను ఎన్ని అబద్దాలు ఆడారో జగన్కే తెలియదని, ఇటువంటి అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు జగన్ మోరోసారి ప్రయత్నిస్తున్నాడని, దాన్ని ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ మహిళలకు అండగా ఉండేందుకు చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో మహిళల మనస్సుకు హత్తుకుందన్నారు. ఢిల్లీ దిగజారుతున్న రాష్ట్ర పరువు, రాష్ట్రంలోని ప్రజల దుస్థితిని మార్చేందుకు ఎన్టీఆర్ ఆనాడు తెదేపాను స్థాపించారని, అప్పటికంటే హీనమైన స్థితిలో రాష్ట్ర ప్రతిష్ట, ప్రజల దుస్థితిని జగన్ ప్రభుత్వం ప్రస్తుతం తెచ్చిందన్నారు. మహిళలకు జిల్లా పరిధిలో బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ, సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తూ, ఆడబిడ్డలకు అండగా రూ.15 వందలు, తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలను చదివిస్తే అంతమందికి రూ.15 వేలు చొప్పును ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ విషయము న్నారు. తెదేపాతోనే మహిళలకు మంచి జరిగిందని, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పేరుతో మొట్టమొదటి మహిళా విశ్వవిద్యాలయం తెచ్చింది తెదేపా ప్రభుత్వంలోనే అన్నారు. రానున్న రోజులు చాలా కీలకమైనవని ప్రతి కార్యకర్త ఒక కార్యదీక్షుడుగా పూనుకుని, ఎన్ని ఆటుపోట్లు వచ్చినా రాష్ట్ర భవిష్యత్తుకోసం ఎదురొడ్డి నిలబడి చంద్రబాబును గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చెన్నుపాటి గాంధీ, ఎస్.ఫిరోజ్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, పొట్లూరి సాయిబాబు, సందిపాటి దేవానంద్, గద్దె ప్రసాద్, దాసరి గాబ్రియేలు, పడాల గంగాధర్, పటమట సతీష్ చంద్ర, యలమంచిలి దేవేంద్ర, కోనేరు రాజేష్, మల్లెల రామకృష్ణ, చిప్పాడ నాగేశ్వరరావు, భాగం సాయిప్రసాద్, గొరిపర్తి నామేశ్వరరావు, పలిశెట్టి అన్నారావు, పేరేపి ఈశ్వర్, మాదల చిన్నతల్లి, షేక్. నాగూర్, దేవరపల్లి అంజనేయులు, కొనసాని నాగమణి, అబ్దుల్ కరీం, కామినేని రవి, గొర్ల గోవింద్, బావిరాజు నానిలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# దోపిడికి గురైన దళితుల భూములను సందర్శించిన.. నిజనిర్ధారణ కమిటీ సభ్యులు









పాలకొల్లు, చించినాడ గ్రామానికి చెందిన గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న దళిత పెరక లంక భూములను అధికారపార్టీ నాయకులు దోపిడీ అడ్డుకుని దళిత బిడ్డలకు అండగా నిలిచిన మాజీ శాసన సభ్యులు నిమ్మల రామానాయుడుని ఇటీవల అరెస్ట్ చేసిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నిజానిర్ధారణ కమిటీ సభ్యులు గా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, మాజీమంత్రి పీతల సుజాత, మాజీ శాసన సభ్యురాలు వంగలపూడి అనిత, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు, శాసనమండలి మాజీ సభ్యులు అంగర రామ్మోహనరావు లను నియమించిన సందర్భంగా చించినాడ లో నిరసన తెలియజేస్తున్న శిభరాన్ని సందర్శించి దళిత సోదరులకు జరిగిన అన్యాయాన్ని నిజానిర్ధారణ కమిటి సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మట్టి త్రవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లే ప్రయత్నం చేసిన కమిటీ సభ్యులను పోలీస్ బలగాలు అడ్డుకున్నాయి. ఈ కార్యక్రమంలో చాగంటి స్వామి, పితాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత గ్రామాలకు వాటర్ ట్యాంకర్లు అందజేత : కేశినేని నాని





తిరువూరు నియోజకవర్గం, ఏ.కొండూరు మండల పరిధిలోని కిడ్నీ బాధిత గ్రామాలకు వాటర్ ట్యాంకర్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు కేశినేని నాని మాట్లాడుతూ కిడ్నీ బాధిత గ్రామాలకు కృష్ణాజలాలను ఈ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ఉపయోగించవచ్చు అనే ఉద్దేశంతో ఏ.కొండూరు మండలంలోని అన్ని గ్రామాలకు ఎక్కువ కెపాసిటీ ఉన్న ట్యాంకర్ల మంజూరు చేశారన్నారు. కిడ్నీ బాధిత గ్రామాల్లో ఒక్కో ట్యాంకర్ కెపాసిటీ 5వేల లీటర్లని, ఎ.కొండూరు మండలం లోని 16 గ్రామాలకు 16వాటర్ ట్యాంకర్లను అందజేయడం జరిగిందన్నారు. ప్రతిరోజూ ప్రజలకు వీటి ద్వారా తాగునీరు అందించాలనే ఉద్దేశంతో మొత్తం 280 గ్రామాలకు మంచి నీటి ట్యాంకర్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ప్రత్యేక దృష్టి పెట్టాం. లక్షల రూపాయలతో విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఓవర్ హెడ్ ట్యాంకులు కట్టించామన్నారు. మొదటి విడతలో నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలానికి 11 వాటర్ ట్యాంకర్లను అందజేశాం. వీటన్నింటికి పూర్తిగా ఎంపి నిధులు కేటాయించామని ఆయన అన్నారు. ఎ.కొండూరు మండలంలో 21 గ్రామాలలో ప్రజలకు కిడ్నీ సమస్యలు ఉన్నాయి. నేడు 16గ్రామాలకు, మలివిడతలో ఇతర గ్రామాలకు ట్యాంక ర్లు ఇస్తాం. 13కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టి అమలు చేస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా కూడా ఏ కొండూరు మండలానికి నిధులు ఇచ్చేలా నా వంతు కృషి చేశానని ఆయన చెప్పారు. కేంద్రంతో మాట్లాడి ఏ.కొండూరు మండలంకి జల జీవన్ మిషన్ స్కీమ్ కింద 38కోట్ల రూపాయల నిధులును మంజూరు చేయించా నన్నారు. విజయవాడ పార్లమెంటు అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ప్రజలు పార్టీలుకు అతీతంగా ఈ వాటర్ ట్యాంకులు ఉపయోగించుకోవాలని కేశినేనినాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్. ఎస్సీ వెంకటరమణ , జిల్లా పంచాయితీ అధికారిని సునీత, పంచాయితీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సీనియర్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యద ర్శి వాసం మునయ్య, ఏ. కొండూరు మండల పార్టీ అధ్య క్షులు గడ్డి కృష్ణారెడ్డి,ఎంఎస్ బేగ్, దేవభక్తుని సీతారాం ప్రసాద్ . సుంకర కృష్ణమోహన్ . దాడి రామారావు, తిరు వూరు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జిమా, పీక్ల, రంగ,పరిశపోగు రాజేష్,ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బిసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు విస్రం డానియల్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సోలంకి రాజు, మైనార్టీ నాయకులు అమానుల్లా, కీసర వేణుగోపాల్ రెడ్డి,ప్రొఫెషనల్ వింగ్ జనరల్ సెక్రెటరీ వసీం అక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన శ్రీరాం రాజగోపాల్



వన్ టూ వన్ నియోజకవర్గ సమీక్షలో ఉండవెల్లి నివాసం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుని మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కలిశారు. మహానాడు వేదికగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం సూచనలతో సలహాలతో ముందుకు పోతున్నట్లు రానున్న రోజుల్లో వారి సహకారంతో తెలుగుదేశం పార్టీని జగ్గయ్యపేటలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని శ్రీరాం తాతయ్య చంద్రబాబు తో తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నందుకు ఇంచార్జ్ శ్రీరాం తాతయ్యని.

నాయకులను,కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న ఎన్నికల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ సమాయత్తం అవ్వాలని నారా చంద్రబాబునాయుడు సూచించారు.

చైతన్యరథం

# దాచేపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న యరపతినేని





దాచేపల్లి టౌన్. 9వ వార్డులో గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురజాల టౌన్ లోని తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తల నడుమ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి" ప్రోగ్రాంని నిర్వహించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల్లో వైసీపీ వాళ్ళు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి. ప్రజలకు వైసీపీ వారు చేస్తున్న అక్రమాలను. అన్యాయాలను తెలియజెప్పి. ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచి వెన్ను తట్టి మేమున్నాం అంటూ గట్టి భరోసా ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన నూతన కార్యక్రమం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా యరపతినేని శ్రీనివాసరావు దాచేపల్లి టౌన్. 9వ వార్డులోని ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను. వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పనితీరును. వారి వైఫల్యాలను ప్రజలకు వివరించి. వారి వద్ద నుండి అభిప్రాయ సేకరణ చెయ్యడం జరిగింది. అలాగే "ఇదేం ఖర్మ మన గురజాలకి" అనే నినాదంతో గురజాల నియోజకవర్గంలో 9 మంది తెలుగుదేశం పార్టీ నాయకులను హత్య చెయ్యడం. అన్నెం పుణ్యం ఎరుగని 8 మంది చిన్నారులు వైసిపి వాళ్ళ చేసిన అక్రమ క్వారీ గుంతల్లో పడి చనిపోవడం. వైసిపి వాళ్లు బీసీ.ఎస్సీ. ఎస్టీ. ఓసి. మైనారిటీలపై దాడులు చెయ్యడం. మహిళలపై అత్యాచారం చెయ్యడం.80 సంవత్సరాల వృద్ధ దంపతులపై "అటెంప్ట్ టు మర్డర్" కేసులు పెట్టడం. 9వ తరగతి విద్యార్థిపై అక్రమ కేసులు పెట్టడం. టిడిపి సానుభూతిపరుల ఆస్తులను ధ్వంసం చెయ్యడం. టిడిపి కార్యకర్త ఇంటికి నిప్పంటించి వారి కుటుంబాన్ని సజీవ దహనం చెయ్యాలని చూడటం. "అల్లాహ్ అల్లాహ్" అంటున్నా ముస్లిం సోదరుడ్ని నేషనల్ హైవేపై కొట్టడం. బ్యానర్లు చింపారనే నెపంతో ముక్కు పచ్చలారని చిన్నారులను రోజంతా పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డెర కార్మికులను యజమానులు చేస్తామని నమ్మబలికి పొట్టకూటి కోసం కూలి పనులు చేసుకుంటున్న వడ్డెర కార్మికులు కూలి డబ్బులు అడిగారని కత్తులతో విచక్షణారహితంగా పొడిచి కడుపులోని ప్రేగులను బయటకు లాగి పైశాచికంగా ప్రవర్తించడం. 40 మంది కాళ్ళు. చేతులు విరగొట్టి వారిని గ్రామంలో ఉండకుండా బయట గ్రామాల్లో ఉండేట్లు చేసి వారి పంట పొలాలను బీడులుగా ఉంచడం. గురజాల నియోజకవర్గంలో ఇలాంటి అనేక సమస్యల గురించి యరపతినేని పాంప్లెట్ల రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాచేపల్లి టౌన్. 9వ వార్డులోని తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. అభిమానులు. రాష్ట్ర. జిల్లా. నియోజకవర్గ. పట్టణ. మండల. గ్రామ. టౌన్ స్థాయిల్లో వివిధ హోదాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రజా భక్షక పాలనా..? సైకో పరిపాలనా..?

**నెల్లూరు జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి**



ప్రజా భక్షక పరిపాలననా..! సైకో పరిపాలన..? ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని ధైర్యమా? లేక డెడ్ బాడీని డోర్ డెలివరీ చేసినా ఏమి జరగలేదని నమ్మకమో...? వైసీపీ ప్రభుత్వంలో గడిచిన నాలుగు సంవత్సరాలలో మహిళలకు. ప్రాణ.మానాలకు రక్షణ ఉందా అని నెల్లూరు జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షులు పనబాక భూలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా. టంగుటూరు మండలం. రావివారి పాలెంలో దళిత మహిళ.అంగన్వాడీ కార్యకర్త, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అయినా హనుమాయమ్మ వైసిపి కార్యకర్త ట్రాక్టర్ తో తొక్కించి.ట్రాక్టర్ నాగేలితో అమ్మతనాన్ని.ఆడతనాన్ని చీల్చుతూ అతి దారుణంగా తొక్కించి చంపినా ఘటన తీవ్ర ఆవేదన కలిగిస్తుందని పనబాక భూలక్ష్మి అన్నారు. పట్టపగలు ఆగస్టు 15 ఇండిపెండెన్స్ డే రోజున ఎస్సీ అమ్మాయి రమ్యను పొడిచి చంపారు. స్వయానా ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం లో దళిత మహిళ నాగమ్మను అత్యాచారం చేసి దారుణంగా హత్య చేయబడ్డారు. నిన్నటి రాత్రి కందుకూరు నియోజకవర్గంలో మాచవరం ఎస్సీ కాలనీ మహిళ శుభ కార్యక్రమానికి వెళ్లి బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు ఆమె పైన అత్యాచార ప్రయత్నం చేశారని ఆమె అన్నారు. పసి బిడ్డ దగ్గర నుంచి ముసలమ్మల దాకా ఆడబిడ్డలపై. మహిళలపై దాడులు. అత్యాచారాలు వందల పైబడి జరుగుతున్న ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో నా ఎస్సీలు. ఎస్టీలు.బీసీలు. మైనారిటీలు. మా అక్క చెల్లెలు అంటూ స్పందిస్తూ మాట్లాడారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ అక్కా చెల్లెమ్మలపై జరుగుతున్న హత్యలను. అత్యాచారాలపైఎందుకు స్పందించడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు తీసుకొచ్చిన దిశా చట్టాలు ఎక్కడ? ఎంతమందికి ఉరిశిక్ష వేశారని అడిగారు. ఇంతా జరుగుతున్న ఆంధ్ర రాష్ట్రంలో హోం మంత్రి తానేటి వనిత. తప్పు చేసిన వాడిని శిక్షించి. బలైన హనుమాయమ్మ కుటుంబానికి అండగా నిలబడాల్సి నటువంటి హోం మినిస్టర్ హోమ్‌కే పరిమితమై ఇప్పటికి ఎటువంటి స్టేట్మెంట్స్ ఇవ్వకపోవడం తీవ్రంగా ఖండిస్తూ ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మహిళా కమిషనర్ వాసిరెడ్డి పద్మ , ముఖ్యమంత్రి యొక్క సతీమణి పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తే మహిళా కమిషనర్ డీజీపీకి వెళ్లి కంప్లైంట్ చేస్తారు. ఏమ్మా మహిళా కమిషనర్ ముఖ్యమంత్రి సతీమణి నా మహిళా..? దళిత మహిళా... మహిళా కాదా...? వైసీపీ మంత్రి ఆది మూలపు సురేష్ దళిత నాయకుడు వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ. గౌరవము. సంపూర్ణంగా ఉన్నాయని బట్టలు చించుకొని చంద్రబాబు నాయుడు గారి యొక్క కార్యక్రమంలో నిరసన చేశారు.మరి మీ వైసీపీ కార్యకర్త దళిత మహిళ అయినా హనుమాయమ్మను అతి కిరాతకంగా అందరూ చూస్తూ ఉండగానే ట్రాక్టర్ ఎక్కించి చంపాడు మరి ఇప్పుడు చేయండి బట్టలు చించుకుని నిరసనలు అని ఎద్దేవా చేశారు. ఇదేనా మీ వైసీపీ ప్రభుత్వం లో దళిత మహిళలకు ఇచ్చే రక్షణ?, గౌరవం. హనుమాయమ్మ హత్యకు కారకుడైన వ్యక్తికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొమరి విజయమ్మ. టౌన్ అధ్యక్షులు రేవతి. అధికార ప్రతినిధి మంగమ్మ. కార్యదర్శి ప్రమీలమ్మ. బీసీ నాయకురాలు శివ లక్ష్మి . అంగనవాడి ప్రధాన కార్యదర్శి మల్లికా. రూరల్ ఉపాధ్యక్షులు వెంకట లక్ష్మి. కార్యదర్శి ప్రమీలమ్మ. కార్యదర్శి అమ్ములు మరియు మహిళ నాయకురాలు పాల్గొనడం జరిగింది.

చైతన్యరథం

# ‘ముదునూరి’ అక్రమ మట్టి త్రవ్వకాలపై ఎస్సీ కమిషన్‌కు లేఖ

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

దళితుల అసైన్డ్ భూముల్లో నరసాపురం వైకాపా ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు అక్రమ మట్టి త్రవ్వకాలపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాశారు. దళితుల జీవనాధారం కోసం గత ప్రభుత్వాల్లో ఇచ్చిన అసైన్డ్ భూముల్లో వైకాపా నేతలు అక్రమ మట్టితవ్వకాలకు పాల్పడుతున్నారన్నారు. నరసాపురం పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైకాపా ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు ప.గో జిల్లా, యలమంచిలి మండలం, చించినాడు గ్రామంలో అక్రమ మట్టి త్రవ్వకాలకు పాల్పడ్డాడు. దళితుల జీవనాధారమైన అసైన్డ్ భూముల్లో మట్టి త్రవ్వుతూ స్మగ్లింగ్ కు పాల్పడుతున్నాడు. జూన్ 6 న ప్రసాద్ రాజు అక్రమాలకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన ర్యాలీ చేసిన దళితులు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీఛార్జ్ చేశారు. పోలీసుల లాఠీఛార్జ్ కారణంగా బాధితులైన దళితులు రక్తపు గాయాలపాలయ్యారు. రక్తపు గాయాల పాలైన దళితులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ, సిఐ, ఎస్.ఐ లు దళితులను కులం పేరుతో అసభ్యపదజాలంతో దూషించారు. దళితులకు అండగా నిలబడిన పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును సైతం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని వివిధ పోలీస్ స్టేషన్ల చుట్టూ త్రిప్పి ఇబ్బందులు పెట్టారు. గాయపడ్డవారికి వైద్యం కూడా చేయించలేదు. కులం పేరుతో దూషించి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కార్యకలాపాలు చేయొద్దంటూ బెదిరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశించండి. ఎమ్మెల్యేపై, పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఐపీసీ చట్టం ప్రకారం తగిన సెక్షన్లతో కేసులు నమోదుచేయించండి. యలమంచిలి ప్రాంతంలో ప్రజలను, ప్రత్యేకించి



దళితులను భయాందోళనలకు గురిచేస్తున్న ఎమ్మెల్యే అగత్యాలపై సమగ్ర విచారణ చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.

# దొరికినంత దోచుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్న జగన్

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

4 ఏళ్లలో రాష్ట్రంలోని సహజవనరుల్ని, ప్రజలసంపదను, ప్రభుత్వఆస్తుల్ని అడ్డగోలుగా దోచేసిన జగన్మోహన్ రెడ్డి అతని దొంగలముఠా, నిన్నటి కేబినెట్ సమావేశంలో చివరి 9 నెలల కాలాన్ని మరింతగా సద్వినియోగంచేసుకొని, రెట్టింపు ఉత్సాహంతో దొరికిందంతా దోచుకోవడానికి ప్రణాళికలు వేసినట్టు స్పష్టమవుతోం దని, టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేబినెట్ సమావేశ నిర్ణయాలుచూస్తే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో క్లియరెన్స్ సేల్ కు తెరలేపినట్టుంది. "జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వపాలన తుదిదశకు చేరింది. నిన్నటి కేబినెట్ సమావేశం చూస్తే ముఖ్యమంత్రి రాష్ట్రంలోని భూములపై క్లియరెన్స్ సేల్ పెట్టినట్టు అర్థమైంది. పెద్దపెద్ద షాపింగ్ మాళ్లలో మాదిరి వైసీపీప్రభుత్వం రాష్ట్రంలోదోపిడీకి సంబంధించి క్లియరెన్స్ సేల్ కు తెరలేపింది. మొన్నటివరకు వైనాట్ 175 అని ప్రగల్భాలు పలికిన జగన్, నిన్న కేబినెట్ సమావేశంలో మంత్రుల్ని బాబ్బాబు అని బతిమాలుకునే దుస్థితికి వచ్చాడు. 9నెల్లలో ఎన్నికల్లో పోటీకి సిద్ధంకండి అని వేడుకుంటున్నాడు. నిన్నటి కేబినెట్ సమావేశం తీరుచూశాక, వైసీపీ ప్రభుత్వం దివాలా అంచులకు చేరినట్టు సుస్పష్టమవుతోంది. తమకు మిగిలిన 9నెలల్లో ఇంకా ఇంకా దొరికినంత దోచుకోండి అనేలా ముఖ్యమంత్రి, మంత్రివర్గ నిర్ణయాలు న్నాయన్నారు. 63 నిర్ణయాల్లో 23 భూములకు సంబంధించినవే... కేబినెట్ సమావేశంలో ప్రజలసమస్యలు ఏపీ ముఖ్యమంత్రికి, మంత్రులకు కనిపిచంలేదు. చిత్తూరుడెయిరీని అమూల్ పరంచేయడం క్విడ్ ప్రోకోనే. రాష్ట్రంలోని సమస్యలు, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగుల ఇబ్బందులు, కష్టాలు ఏపీ కేబినెట్ కు కనిపించలేదు. కేబినెట్ సమావేశంలో 63 నిర్ణయాలు తీసుకుంటే, 23నిర్ణయాలు భూములకు సంబంధించినవే. భూములు కొట్టేయడం పైనే కేబినెట్ శ్రద్ధపెట్టింది. 22ఏ భూములు, ఇతరవివాదాల్లోని భూముల్ని తనపార్టీవారికి, తనవర్గానికి కట్టబెట్టేందుకు జగన్ ఉవ్విళ్లూరుతున్నాడు. ఇప్పటికే విశాఖపట్నం చుట్టుపక్కల ప్రాంతాల్లో రూ.40వేలకోట్ల విలువైన భూముల్నిమింగేశారు. గుజరాత్ సంస్థ అమూల్ ను అనేకరాష్ట్రాలు తిరస్కరిస్తుంటే, ఏపీప్రభుత్వంమాత్రం రూ.5వేలకోట్ల ప్రజలసొమ్మును కట్టబెట్టి మరీ రాష్ట్రంలోని పాడిపరిశ్రమను నాశనంచేయడానికి సిద్ధమైంది. రాష్ట్రంలోని పాడి రైతులకు లీటర్ కు 4రూపాయలు ఇస్తానన్న బోనస్ఏమైందో ముఖ్యమంత్రి సమాధానంచెప్పాలి. చిత్తూరుడెయిరీసహా, దానిపరిధిలోని 29ఎకరాలభూమిని జగన్మోహన్ రెడ్డి 99ఏళ్లపాటు అమూల్ కు లీజుకిచ్చాడు. రాష్ట్రంలోని పాడి రైతులు, సహకార సంఘాలు, పాడిపరిశ్రమపై ఆధారపడిబతికే కుటుంబాలు ఏపీ ముఖ్యమంత్రికి కనిపించడంలేదా? గుజరాత్ సంస్థకు మేలుచేస్తే ఏపీసొమ్మంతా ఆసంస్థకు పోతుంది. ఏపీలోని పాడిపరిశ్రమకు, పాల



డెయిరీలకు న్యాయంచేస్తే రాష్ట్రం బాగుపడుతుంది. చిత్తూరు డెయిరీని అమూల్ సంస్థకు కట్టబెట్టడం క్విడ్ ప్రోకోలో భాగమే. టీడీపీప్రభుత్వం వచ్చినవెంటనే జగన్మోహన్ రెడ్డి కేబినెట్ పరంగా తీసుకున్న ప్రతినిర్ణయాన్ని సమీక్షిస్తుంది. ప్రజలఆస్తులు, భూములు, ప్రభుత్వభూములు కొట్టేసినవారిని, వారికి సహకరించిన అధికారుల్ని, వ్యవస్థల్ని టీడీపీప్రభుత్వం వదిలిపెట్టదు. ముఖ్యమంత్రిని, మంత్రుల్నినమ్మి నిబంధనలు, చట్టాలకు తిలోదకాలిచ్చి ముందుకెళ్లేవారందరికీ మొసళ్లపండుగ ముందు ఉంటుంది." అని బొండా ఉమ హెచ్చరించారు.

# టిడిపి మేనిఫెస్టోపై విమర్శలు చేసి జగన్ దృష్టిలో పడాలనే సాయిరెడ్డి తపన

### మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు

ఎంపీ సాయిరెడ్డికి పార్టీలో ఉనికి సమస్య మొదలైనట్లు ఉంది. చాలా రోజుల తరువాత పార్టీ ఆఫీస్ కు వచ్చిన సాయిరెడ్డి టీడీపీ మేనిఫెస్టో పై విమర్శలు చేసి జగన్ దృష్టిలో పడేందుకు నానా పాట్లు పడుతున్నారని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. మహానాడులో తెలుగుదేశం ఇచ్చిన మొదటి ఫేజ్ మేనిఫెస్టో వైసీపీ నేతలకు నిద్రలేకుండా చేస్తుందని రోజూ వాళ్ల ఉలిక్కిపాటు చూస్తేనే అర్థం అవుతుందన్నారు. రూ. 2 కిలో బియ్యం వంటి కొత్త పథకాలు, మహిళలకు ఆస్తిహక్కు వంటి నిర్ణయాలు....ప్రజల వద్దకు పాలన వంటి సంస్కరణలు, జన్మభూమి వంటి కార్యక్రమాలు, విజన్-2020తో ప్రజల బతుకులు మార్చిన ఆలోచనలు చేసిన తెలుగుదేశం పార్టీ ఎవరినీ కాపీ కొట్టాల్సిన అవసరం లేదని మీరు, మీ పేటీఎం గాళ్లు తెలుసుకోవాలన్నారు. దేశం రేపు చేసే ఆలోచనను మా అధినేత చంద్రబాబు నేడు ఆలోచించి అమలు చేస్తారన్నారు. అదీ ఆయన గట్స్...విజన్. 4 దశాబ్దాల తెలుగుదేశం తెచ్చిన పాలసీలను తర్వాత దేశం ఫాలో అయ్యిందన్న విషయం నిన్న మొన్న రాజకీయాల్లోకి వచ్చిన మీకు ఎలా తెలుస్తుందిలే అన్నారు. మేం ప్రకటించింది మాయా ఫెస్టో కాదు. ఏపీ రాజకీయాల నుంచి వైసీపీని మాయం చేసే తిరుగులేని మేనిఫెస్టో అన్నారు. సాయిరెడ్డి చెప్పిన దాంట్లో ఒక్కటి మాత్రం నిజం ఉంది. అందరినీ అన్నివేళలా ఎవరూ మోసం చేయలేరు. ఒక్క ఛాన్స్‌తో మీరు చేసిన మోసాన్ని ప్రజలు పూర్తిగా అర్థం



చేసుకున్నారు. మీరు ఎన్ని మాయమాటలు చెప్పినా మళ్లీ ప్రజలను మోసం చెయ్యలేరని ఆయన ఎద్దేవా చేశారు.